RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 04.04.2025 | సంపుటి : 11 సంచిక : 255 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

పనులు నిలిపివేయండి

సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని పోలీసులకు ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): సుప్రీం ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క,

మిగతా 2లో..

కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై

మంత్రుల కమిటీ

సభ్యులుగా డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు

రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం 2లో

తెలంగాణ రాష్ట్ర సర్కారుకు సుప్రీం కోర్టు ఆదేశాలు

మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సర్వోన్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ(జనంసాక్షి): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారం టూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజి స్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయ స్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన

మిగతా 2లో..

విద్యార్థుల పోరాట ఫలితమే ఈ తీర్పు: బీజేపీ 2లో

సీఎం రేవంత్ మొండి వైఖరి వీడాలి

మాజీ మంత్రి కేటీఆర్

సుప్రీం తీర్పు సర్కారుకు కనువిప్పు కావాలి:హరీశ్

హైకోర్టులోనూ స్టే

7వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

అప్పటివరకు పనులు నిలిపివేయాలని ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఈ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులోనూ విచారణ

మిగతా 2లో..

దంచికొట్టిన వాన

వానలు మస్తున్నయ్.. అప్రమత్తంగా ఉండండి

అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

- తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- రాష్ట్రంలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం
- హైదరాబాద్‌లో ప్రాంతాలు జలమయం
- పాలమూరులో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు.

మిగతా 2లో..

థాయ్‌లాండ్,భారత్‌లు

అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయి

బ్యాంకాక్ పర్యటనలో ప్రధాని మోడీ

బ్యాంకాక్(జనంసాక్షి): బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోదీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసంలోని గాథలు భాగమని మోదీ అన్నారు దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సుకోసం రెండు రోజుల పాటు గురువారం మోదీ థాయ్‌లాండ్ వెళ్లారు. ప్రధానుల భేటీ అనంతరం

మిగతా 2లో..

అనర్హత ఎమ్మెల్యేల కేసులో..

తీర్పు రిజర్వు

చట్టసభల్లో సీఎం వ్యాఖ్యలు సరికావు: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి

మిగతా 2లో..

సుప్రీం జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలి

న్యూఢిల్లీ(జనంసాక్షి): న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేసేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా

మిగతా 2లో..

ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఏకగ్రీవ నిర్ణయం

న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు

వక్ఫ్ సవరణ బిల్లు

రాజ్యాంగంపై దాడే..

రాజ్యసభలో సోనియా ఆగ్రహం

న్యూఢిల్లీ(జనంసాక్షి): సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది,

మిగతా 2లో..

భారీగా భారత భూభాగాన్ని ఆక్రమించిన చైనా

దీనిపై రాష్ట్రపతి, ప్రధాని బీజింగ్‌కు లేఖ కూడా రాసినట్లు తెలిసింది

అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది • దాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలి

ట్రంప్ సుంకాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు విఘాతం • దీనిపై కేంద్రం స్పందించాలి:రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్-చైనా వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చైనా భారత్‌కు చెందిన 4 వేల కి.మీ. పైగా భూభాగాన్ని ఆక్రమించింది. దీనిపై ప్రధాని మోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది. దాన్ని తిరిగి తీసుకోవాలి' అని రాహుల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై కేంద్ర ప్రభుత్వం స్పందన తెలియజేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.గురువారం లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, రాహుల్ వ్యాఖ్యలకు భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ గట్టిగా బదులిచ్చారు. ఎవరి హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని అధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసన్నారు. దోక్లాపై ప్రతిష్ఠంభన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి సూప్ ఎవరు తాగారో తెలుసని రాహుల్‌పై విమర్శలు చేశారు. ఇలాంటి అంశంపై రాజకీయాలు చేయడం వల్ల ఏ ఫలితం ఉండదన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు వారే (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) సమాధానం చెప్పాలన్నారు.అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు.

మిగతా 2లో..

బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

తెలంగాణ కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ వార్త 2లో

ప్రతిచర్యలు తప్పవు

అమెరికాను వీడొద్దు..

మళ్లీ తిరిగి రావడం కష్టమే..

హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేసిన టెక్ దిగ్గజాలు

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసదారుల కంటిమీదకునుకు లేకుండా చేస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ పాలసీ విషయంలో ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనన్న గందరగోళం వారిలో గుబులు పుట్టిస్తోంది. ఈ తరుణంలో టెక్

మిగతా 2లో..

అమెరికా సుంకాలపై చైనా ఆగ్రహం

బీజింగ్(జనంసాక్షి): ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలను ప్రకటించిన నేపథ్యంలో చైనా స్పందించింది. యూఎస్ తన సుంకాల విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరింది. దేశ ప్రయోజనాలు కాపాడుకునేందుకు ప్రతిచర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.కొన్నేళ్లుగా ఇరుదేశాలతో వాణిజ్య చర్చల్లో కుదిరిన ప్రయో జనాలను, అంతర్జాతీయ వాణిజ్యం ద్వారా చాలా కాలంగా ఎంతో లాభం పొందిందనే వాస్తవాన్ని అమెరికా విస్మరించిందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ సరఫరా గొలుసులను దెబ్బతీసే వాణిజ్య యుద్ధానికి దిగుతున్న నేపథ్యంలో చైనా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పింది. తన హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించుకునేందుకు ప్రతిచర్యలు తప్పవని హెచ్చరించింది.ఈ ఏడాది ప్రారంభంలో యూఎస్‌పై చైనా విధించిన 20% సుంకాల కంటే

మిగతా 2లో..

ట్రంప్ సుంకాల ప్రభావాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాం

అధికారికంగా స్పందించిన భారత వాణిజ్యశాఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్‌పై అమెరికా 27శాతం సుంకాలు విధించడంపై వాణిజ్య శాఖ అధికారికంగా స్పందించింది. సుంకాల వల్ల తలెత్తే పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. పారిశ్రామిక వర్గాల తోపాటు అన్ని భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకుం టున్నామని తెలిపింది. అదేవిధంగా అమెరికా వాణిజ్య విధానంలో చోటుచేసుకున్న కొత్త మార్పుల వల్ల కలిగే ప్రయోజనాలను కూడా అంచనా వేస్తున్నామని తెలిపింది.భారత్ సహా ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల

మిగతా 2లో..

ఔషధాలకు ఊరట

ప్రతీకార సుంకాల నుంచి భారత ఫార్మా పరిశ్రమకు మినహాయింపు వార్త 2లో

'టోల్' తీసుడే..

దేశవ్యాప్తంగా ఛార్జీలను పెంచిన ఎన్‌హెచ్ఏఐ

న్యూఢిల్లీ(జనంసాక్షి): హైవే ప్రయాణికులకు షాకింగ్ న్యూస్. ఇకపై హైవేలో ప్రయాణం మీ జేబుకు భారంగా మారనుంది. ఎందుకంటే టోల్ ట్యాక్స్ పేమెంట్‌ను పెంచింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా హైవే విభాగాలపై టోల్ ఛార్జీలను సగటున 4 నుంచి 5 శాతం వరకు పెంచినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. అయితే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో డ్రైవర్లకు పెరిగిన ఈ టోల్ పన్ను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చిందని గమనించాలి.

మిగతా 2లో..

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో

నకిలీ వీడియోలతో దుష్ప్రచారం

భారాస ఐటీ సెల్‌పై కేసు నమోదు వార్త 2లో

తెలంగాణ హైకోర్టులో

కేసీఆర్‌కు ఊరట

రైల్‌రోకో కేసు కొట్టివేత

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
04.04.2025

సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలి

అంగీకరించారు. ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఏప్రిల్ 1వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా సమావేశమయ్యారు. అందులో తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేందుకు వారంతా సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు.

'టోల్' తీసుడే..

ఏడాది తిరగకముందే మళ్లీ పెంపు: గతంలోనే జూన్ 2024లో ఈ టోల్ ట్యాక్స్ పెంచారు. ఇప్పుడు ఏడాది లోపే మరోసారి టోల్ పన్ను పెరగడం గమనార్హం. న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. టోకు ధరల సూచిక ఆధారంగా ద్రవ్యోల్బణంతో టోల్ రేట్లను సమలేఖనం చేసే %చీనూ×% వార్షిక సమీక్షలో భాగంగా ఈ టోల్ పన్ను పెంపుదల వచ్చింది. అయితే %చీనూ×% అన్ని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలకు వేర్వేరు టోల్ రేట్ల పెంపుదలలను ఆదేశించిందని సమాచారం. అంటే వివిధ టోల్ ప్లాజాలు, మార్గాలలో వివిధ రకాల వాహనాలకు టోల్ పన్ను భిన్నంగా పెరిగిందన్నమాట. దేశవ్యాప్తంగా ప్రధాన మార్గాలను ఉపయోగించే డ్రైవర్లపై తాజా టోల్ పన్ను పెరుగుదల ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. ఈ మార్గాల్లో దిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్‌వే, తూర్పు పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే, దిల్లీ-జైపూర్ హైవే వంటి హైవేలు కూడా ఉన్నాయి. జాతీయ రహదారుల రుసుము (ధరల నిర్ధారణ, సేకరణ) నియమాలు, 2008 ప్రకారం.. ప్రతి సంవత్సరం ఈ టోల్ రేట్లను సర్దుబాటు చేస్తుంది.

ప్రతిచర్యలు తప్పవు

అదనంగా చైనాపై 34% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ బుధవారం ప్రకటించారు. దాంతో మొత్తం సుంకాలు 54%కు పెరిగినట్లయింది. అమెరికా ఎన్నికల నేపథ్యంలో ట్రంప్ ప్రచారం చేసినట్టుగానే చైనాపై 60% సుంకాలు విధింపునకు సమీపంలోకి చేరింది. చైనా, హాంకాంగ్ నుంచి వచ్చే తక్కువ విలువ కలిగిన 'డ్యూటీ ఫ్రీ(సుంకాలు మినహాయింపు)' వస్తువులను అమెరికాలోకి అనుమతించే వాణిజ్య విధానాన్ని రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు.

ట్రంప్ సుంకాల ప్రభావాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాం

మోత మోగించారు. ప్రత్యర్థి, మిత్ర దేశాలు అనే తేడా లేకుండా దాదాపు అన్ని దేశాలపై 10 నుంచి 50 శాతం మేర సుంకాలు విధించారు. దీనిపై ఆయా దేశాలు ఆచితూచి స్పందిస్తున్నాయి. ట్రంప్ ప్రకటన ఏకపక్షంగా ఉందని, వీటిని వ్యతిరేకిస్తున్నామని చైనా వంటి దేశాలు పేర్కొన్నాయి. అటు ఈయూ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది.

ఔషధాలపై ఊరట

న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికా తాజాగా విధించిన ప్రతీకార సుంకాల నుంచి భారత ఫార్మా పరిశ్రమకు మినహాయింపు ఇస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మొత్తం యూఎస్‌లో వినియోగించే జనరిక్ ఔషధాల్లో 40 శాతం కంటే ఎక్కువగా భారత్‌లో తయారవుతున్న ఉత్పత్తులే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ సుంకాల విధింపు నిర్ణయం అమెరికాలోనూ ఔషధాల సంక్షోభాన్ని తీసుకొస్తుందేమోననే ఆందోళనలతో ఈమేరకు వెనక్కి తగ్గుతున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిర్ణయం అమెరికా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో భారతదేశం తయారు చేస్తున్న జనరిక్ మందుల పాత్రను నొక్కి చెబుతుంది.ఈ సుంకాల మినహాయింపు భారత ఔషధ ఎగుమతులకు ప్రయోజనం చేకూరుస్తుండగా, ఇతర రంగాల్లో అమెరికా ఎగుమతులు పెరిగే అవకాశాలున్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అమెరికా సుంకాలకు అనుగుణంగా భారత్ యూఎస్ వస్తువులపై సుంకాల్లో మార్పులు చేస్తే వాణిజ్య అడ్డంకులు తొలగిపోయి దేశంలో అగ్రరాజ్య ఎగుమతులు ఏటా 5.3 బిలియన్ డాలర్లు పెరుగుతాయనే అంచనాలున్నాయి. ఇది రెండు దేశాల మధ్య మరింత సమతుల్య వాణిజ్య సంబంధాలను పెంపొందిస్తుందనే వాదనలూ లేకపోలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల బాంబు పేల్చారు. అనుకున్నట్లుగా విదేశీ ఉత్పత్తులపై భారీగా సుంకాలు వడ్డించారు. భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. వియత్నాం ఉత్పత్తులపై 46 శాతం, చైనాపై 34 శాతం, యూరోపియన్ యూనియన్(ఈయూ)పై 20 శాతం, స్విట్జర్లాండ్‌పై 31, తైవాన్‌పై 32, జపాన్‌పై 24, యూకేపై 10 శాతం సుంకాలను ఖరారు చేశారు. అన్ని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్‌పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఏప్రిల్ 2వ తేదీని 'విముక్తి దినం'గా ట్రంప్ ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించే టారిఫ్‌ల సంబంధ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు ఇందులో ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రతీకార టారిఫ్‌ల పరిణామాలను ఎదుర్కొనే వ్యూహాలపై వాణిజ్య, పరిశ్రమల శాఖ కసరత్తు చేసినట్లు వివరించాయి.

అమెరికాను వీడొద్దు..

దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేశాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో లేదోననే ఆందోళనల మధ్య ఈ హెచ్చరిక చేశాయి.తిరిగి అమెరికా ప్రవేశానికి నిరాకరిస్తారేమోననే భయంతో భారత్ వెళ్లాలనే ప్లాన్‌ను వాయిదా వేసుకున్నామని ఇద్దరు వీసాదారులు మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. అలాగే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేయాలని ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై ఓ భారత ఉద్యోగి ఆందోళన వ్యక్తంచేశారు.

భారీగా భారత భూభాగాన్ని ఆక్రమించిన చైనా

ఈ క్రమంలో భారత్ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే.. ట్రంప్ సుంకాల బాంబు వేశారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52% సుంకం విధిస్తున్నందున, తాము 27% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

తెలంగాణ కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

కంచ గచ్చిబౌలి భూముల్లో పనులు నిలిపివేయండి

కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు-తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు.

హైకోర్టులోనూ స్టే..

జరిగిన విషయం తెలిసిందే. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని.. అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టు లోనూ పిటిషన్ దాఖలైంది. అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను న్యాయస్థానం ఆదేశించింది. అప్పటివరకు చెట్లను నరికివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విష యంపై ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సిం ఘ్వి వాదనలు వినిపించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుప గా.. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీర్ గవాయ్ స్పష్టం చేశారు.

కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై మంత్రుల కమిటీ

హైదరాబాద్(జనంసాక్షి):కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. హెచ్‌సీయూ విద్యార్థులు, ప్రజాసంఘాలతో ఈ కమిటీ సంప్రదింపులు జరపనుంది.

సీఎం రేవంత్ మొండి వైఖరి వీడాలి

హైదరాబాద్(జనంసాక్షి): హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి:హరీష్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు.పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం,పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీం కోర్టుకు పంపింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో నకిలీ వీడియోలతో దుష్ప్రచారం భారాస ఐటీ సెల్‌పై కేసు

హైదరాబాద్,ఏప్రిల్3(జనంసాక్షి):కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి.నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు.

సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయ స్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరిం చవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమి షనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు-.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

ఇది విద్యార్థుల పోరాట ఫలితమే ఈ తీర్పు..

హైదరాబాద్(జనంసాక్షి):హెచ్‌సీయూ భూముల విషయంలో విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నాం ". "యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలి. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిది" అని రఘునందన్ పేర్కొన్నారు.

కేసీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట

సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరపు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

థాయ్‌లాండ్,భారత్‌లు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయి

మోదీ మాట్లాడుతూ.. "భారత్- థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాలీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని హర్షం వ్యక్తంచేశారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌ది కీలక పాత్ర అని మోదీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని, విస్తరణ వాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరఫున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు.

దంచికొట్టిన వాన

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హై దరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమ యమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి.

హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవరణ ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వె

సీసీఎస్ నిబంధనల సవరణలు వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్ర) డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఆర్థిక బిల్లుల్లో కేంద్ర పౌర సేవల సీసీఎస్ (పెన్షన్) నిబంధనల సవరణలు వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్ర) డిమాండ్ చేసింది. నగరంలోని కోటీలో కేంద్రీయ సదన్ వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్ర) రాష్ట్ర కమిటీ, రైల్వే, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, ఇన్ కం టాక్స్, సేల్స్ టాక్స్ పెన్షనర్లతో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ సంఘాలు వేలాది మంది పెన్షనర్లతో నిరసన ప్రదర్శనను నిర్వహించాయి. దీనికి టాప్ర డిప్యుటీ సెక్రటరీ జనరల్ నామాల సోమయ్య అధ్యక్షత వహించారు. వి.క్రిష్ణమోహన్ పర్యవేక్షించారు. దీనికి జాతీయ కమిటీ చైర్మెన్ ఎంఎన్ రెడ్డి, టాప్ర ప్రధాన కార్యదర్శి పి క్రిష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, డా ఎల్ అరుణ, టి. సీతారాం, ఎం క్రిష్ణారావు, ఎన్. బ్రహ్మచారి, నర్సింగరావు, జి అశోక్, ఎన్. రమేష్, జి. స్వామి, ఎంఏ రహీం తదితరులు పాల్గొన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వ, ఈపిఎస్ పెన్షనర్లు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీసీఎస్ (పెన్షన్) రూల్స్ 1972, 2021, అసాధారణ పెన్షన్ రూల్స్ 2023లో మార్పులు తీసుకొచ్చారని, ఈ బిల్లు ప్రకారం ఇకనుండి వేతన సవరణ కమిషన్ ఇచ్చే సూచనలు ఉద్యోగులకు మరియు 01.01.2026 తరువాత ఉద్యోగ విరమణ చేసే పెన్షనర్లకు మాత్రమే వేతన/పెన్షన్ సవరణ జరుగుతుందని, ఉదాహరణకు ఇప్పుడు పెన్షనర్లుగా ఉన్నవారికి ఎటువంటి ప్రయోజనం ఉండదని, ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు గ్రూపులుగా విభజిస్తున్నారని, 01.01.2026కు మందు ఉద్యోగ విరమణ చేసినవారు ఒక గ్రూపు, తదుపరి ఉద్యోగ విరమణ చేసినవారు ఇంకొక గ్రూపు, ఇప్పుడు ఉన్న పెన్షనర్లకు మరియు 01.01.2026 కు మందు అంటే 31.12.2025 వరకు ఉద్యోగ విరమణ చేసే వారికి 8 వ వేతన సవరణ కమిషన్ సిఫారసులు వర్తించవని తెలిపారు. ఈ మార్పులను 01.06.1976 నుండి అమలు అయ్యేవిధంగా రూపొందించారని, కాబట్టి ఇప్పటి దాకా వేతన సవరణ కమిషన్ ఇచ్చిన సూచనల ప్రకారం లబ్ది పొందిన పెన్షనర్లందరి నుండి ఏక మొత్తంలో లక్షల రూపాయలు వసూలు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం తన దగ్గర పెట్టుకుందని తెలిపారు. వేతన సవరణ కమిషన్ సూచనలను ప్రభుత్వం ఎప్పుడు, ఎలా అమలు చేయాలన్నది ఇకముందు నుండి ప్రభుత్వం చేతిలోనే ఉంటుందని, ఇప్పటి దాకా వేతనం మాత్రమే సూచనలు అమలు తేదీనుండి చెల్లించారని, అలవెన్సులు తరువాత తేదీలలో తమ ఇష్టం వచ్చినట్లు అమలు చేసారని, ఇక నుండి వేతనాన్ని కూడా తమ ఇష్టం వచ్చిన తేదీనుండి అమలు చేసే అధికారం ప్రభుత్వానికి వచ్చిందని, అంతే కాదు బకాయిల చెల్లింపు అనేది ఉండదని పేర్కొన్నారు.

శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

మోడీ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కల్గిన ప్రతి ఒక్కరికీ ఐదు కిలోల బియ్యం మూడు సంవత్సరాల నుంచి ఉచితంగా అందిస్తోంది నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం' అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనారిటీ మోర్చానాయకుడు ముహ్మద్ నయీమ్ అన్నారు. మామిడిపల్లి గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా బీజేపీ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 2.80 కోట్ల పేద ప్రజలకు లబ్ధిచేకూరుతుందన్నారు. కేంద్రప్రభుత్వం సుమారు 56 శాతం బరిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 44 శాతం మాత్రమే బరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో ఎక్కడ కూడా మోదీ పేరు కానీ, ఆయన ఫొటో కానీ పెట్టలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా 41శాతం ఉందని, ఈ పథకం ద్వార రాష్ట్ర ప్రభుత్వానికి భారం అధికంగా పడుతుందన్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు చేసే హడావిడి అంతాఇంతా కాదన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇచ్చినట్టే ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేష్‌యాదవ్, గురజాని గణేష్‌గౌడ్, గుజ్జుల పద్మారావు, యాతం మహేందర్‌యాదవ్, యాతం శ్రీకాంత్, చిల్కూరి శంకర్, కర్ణకోట జగదీష్, ఆదిల అర్జున్, ఆదిల నర్సింహ, ఆదిల బలరాజ్, పాల్గొన్నారు.

వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

- అడవుల్లో మంటల నివారణకు చర్యలు

ఆదిలాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమాదాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటనలపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు. ఆ తర్వాత మండల నివేదికలను డీఆర్వోకు సమర్పించాలని ఆదేశించారు.

సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

- హెచ్‌సీయు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి వేలం ప్రకటనను నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేను స్వాగతిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతోందని, దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిందని, ఈ నేపథ్యంలో ఆ భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని స్వాగతిస్తున్నామని, ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

కోల్ ఇండియా సీఎండీని కలిసిన బీఎంఎస్ నేతలు!

(ప్రత్యేక ప్రతి నిధి/జనంసాక్షి)

బిఎంఎస్ కోల్ ఇన్‌చార్జ్ లక్ష్మా రెడ్డి నేతృత్వంలోని అఖిల భారత్ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఎబికెఎంఎస్) ప్రతినిధి బృందం కోల్ ఇండియా చైర్మన్ పిఎం ప్రసాద్‌ను కలిసింది. ఈ ప్రతినిధి బృందంలో ఎబికెఎంఎస్ అధ్యక్షుడు సంజయ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్‌తో పాటు రంజన్ బెహెరా, ఆశిష్ మూర్తి, సుష్మితా పటేల్ ఉన్నారు. ఛైర్మన్ ముందు బొగ్గు కార్మికులకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించి డిమాండ్లు ఉంచారు. అఖిల భారత ఖదాన్ మజ్దూర్ సంఘ్ 19వ త్రైవార్షిక సమావేశంలో ఆమోదించిన వివిధ తీర్మానాలను ప్రతినిధి బృందం ఛైర్మన్‌తో చర్చించింది. శాశ్వత కార్మికుల సంఖ్య నిరంతరం తగ్గుతూ, ఉత్పత్తిలో తాత్కాలిక కార్మికుల భాగస్వామ్యం పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. బొగ్గు పెన్షన్‌లో స్థిరత్వాన్ని అందించడానికి, సెస్ మొత్తాన్ని టన్నుకు రూ.10 నుండి రూ.20కి పెంచాలని డిమాండ్ చేశారు. దీనిపై ఛైర్మన్ త్వరలో సానుకూల చొరవ తీసుకుంటామని తెలియజేశారు. బొగ్గు పరిశ్రమలో మైనింగ్ కాని ఉద్యోగాలలో నిమగ్నమై ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు (హై పవర్ కమిటీ వేతనాల పరిధిలోకి రాని వారు) రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు, ఏది ఎక్కువైతే అది చెల్లించాలని, బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కాంట్రాక్టు కార్మికులకు మరియు వారిపై ఆధారపడిన వారికి వైద్య సౌకర్యాలు కల్పించాలని, అన్ని కాంట్రాక్టు కార్మికులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఖాళీగా ఉన్న కంపెనీ వసతిని కేటాయించాలని కోరారు.

ఎన్‌హెచ్ -63పై ఎంపీ వంశీ ప్రశ్నకు

మంత్రి గడ్కారీ సమాధానం!

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే -63 భూసేకరణ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి గడ్కరీ సమాధానమిచ్చారు. లక్షెట్టిపేట్, మంచిర్యాల జిల్లాల రైతులు నేషనల్ హైవే -63 కోసం భూసేకరణను వ్యతిరేకిస్తున్నారు.

ఈ ప్రాంతం ఎన్‌హెచ్-163పై కాకుండా ఎన్‌హెచ్ -63 పై ఉంది. భూసేకరణలో మొత్తం వ్యవసాయ భూమి 112 హెక్టార్లు, ప్రభావిత రైతులు 1014 మంది, ప్రతిపాదిత పరిహారం రూ. 112 కోట్లుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఎన్‌హెచ్-63ను విస్తరించడంపై పరిశీలించింది. లక్షెట్టిపేట్ నుండి ముల్కల్ల వరకు (15 కి.మీ) అర్బన్ డెవలప్‌మెంట్ ఎక్కువగా ఉండటం వల్ల విస్తరణ కష్టతరమవుతుంది. ఈ ప్రాంతంలో నివాసాలు, వాణిజ్య స్థాపనలు, మిషన్ భగీరథ నీటిపంపింగ్ పైపులు ఉన్న కారణంగా విస్తరణ సాధ్యపడలేదు. ప్రజా ప్రతినిధుల అభ్యర్థన మేరకు లక్షెట్టిపేట్ పట్టణానికి బైపాస్ నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పించారు. కొత్త హైవే మార్గాన్ని ఎన్హెచ్-63 నుండి (రాయపట్నం జంక్షన్ నుంచి ముల్కల్ల గ్రామం వరకు) మారుస్తున్నారు. భూసేకరణపై రైతుల వ్యతిరేకత ఉన్నప్పటికీ, ప్రస్తుత రహదారిని విస్తరించడం కష్టంగా ఉందని కేంద్ర ప్రభుత్వం భావించింది. మార్గదారి మార్పుతో పాటు బైపాస్ నిర్మాణ ప్రతిపాదనను తీసుకొచ్చారు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- హెచ్‌సీయూ భూముల రక్షణ పోరాటంలో మరోసారి అనంతుల మధు ముందస్తు అరెస్ట్

చివ్వెంల, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : హెచ్‌సీయూలో భూమల రక్షణకు విద్యార్థులు కొనసాగస్తున్న పోరాటనికి మద్దత్తు తెలియజేస్తున్నా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్ ని పోలీస్‌లు గురువారం మరోసారి ముందస్తు అరెస్ట్ చేసి చివ్వెంల పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, యువత కి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళిక లు రూపొందించి సంపద సృష్టించి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించల్సింది పోయి, భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడవల్సిన యూనివర్సిటీ భూములు ప్రభుత్వ భూములు ఇష్టం వచ్చినట్లు రియల్టర్ లకు అమ్మి తెలంగాణ రాష్ట్రాన్ని కాంక్రిట్ జంగల్ చేయడన్ని ప్రభుత్వం విరామించుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రము లో అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రము లో " మోహబాత్ కా దుకాన్ " (ప్రేమ దుకాణం) ఓపెన్ చేస్తాం అని, ప్రజా పాలనా చేస్తాం అని ప్రకటించి, అధికారంలోకి వచ్చిన 15 నెలల నుండి ప్రజాస్వామ్యన్ని బిపరి హాసించే రీతిలో అప్రకటిత ఏమర్జెన్సీ పాలనా కొనసాగిస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే, ప్రశ్నించే గొంతులను ముందస్తు అరెస్ట్‌ల పేరుతో అక్రమ అరెస్ట్ లు చేయడాన్ని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు తీవ్రంగా ఖండించారు. ఆదాయం పెంచుకొనే సాకు తో ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములు అమ్మడం సరైన్ది కాదు అని అన్నారు. యూనివర్సిటీ భూములు అయిన ప్రభుత్వ భూములు అయిన సరే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కై రక్షించవలసిన పాలన యంత్రంగమే రియల్ ఎస్టేట్ వ్యాపారి పాత్ర పోషించడం, భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేయడమే అవుతుంది అని అన్నారు. హెచ్‌సీయూ పరిధిలో కంచె గచ్చి బౌలి ప్రాంతంలో వన్య ప్రాణులకు నిలువ నీడ లేకుండా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సుమాటో గా స్వీకరించి విచారణ జరిపి చర్యలు చెప్పటాలని డిమాండ్ చేసారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటనికి మద్దతు కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు.

ప్రభాత్ భేరీ ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : నియోజకవర్గంలోని చేపూరు మండలంలో మిట్టపల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ ప్రాంగణంలో విద్యార్థులకు పచ్చదనాన్ని అందించాలని లక్ష్యంతో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సూచన సాధించవచ్చని విద్యార్థినులకు వివరించారు. పరిశుభ్రత మరియు ఆరోగ్యం పాఠశాల పరిసరాలను అర్థమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన ప్రశాంత వాతావరణం అందించవచ్చని తెలిపారు. చెట్ల పెంపకం మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చు అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ ,డిపిఓ వెంకటేశ్వరరావు ,సి ఈ ఓ గణపతి,ఎమ్మార్వో వనజా రెడ్డి ,జి సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీపతి బాపు, ఏపిఎం ఏపీవో ,మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

Change of Name

I, Biradar Suresh c/o Biradar nandappa R/o H No: 9-33,kappad village,jharasangam mandal,sangareddy district-502257 Have Changed My minor daughter name from Biradar Parvathi To Biradar Rishika.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లైంట్ ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో లోన్ కొరకు అప్లికేషన్ చేయడం జరిగింది. శ్రీమతి చాకలి వెంకటమ్మ భర్త దుర్గప్ప గారికి సంబంధించిన ధన్వాడ గ్రామం మరియు మండలానికి సంబంధించిన నా సొంత ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1805/2020 తేదీ. 25-11-2023 నాడు నా పని నిమిత్తం బ్యాంకులో పని ఉండి పోవు సమయంలో మరియు మార్గమధ్యంలో నా సొంత ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంటు పడిపోయినావి కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో తెచ్చి ఇవ్వగలరని మనవి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఏడు రోజులలో తెలపగలరు. 30-08-2024 నాడు పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది

G.M. RAVI PRAKASH
ADVOCATE
HNO. 1-4-33/L2
Radhakrishna Colony
2nd Railway Gate
GADWAL-509125
Jogulamba Gadwal District
gmraviprakash2@gmail.com
Cell. 9966182979

దళిత సామాజిక సాహితీ స్వరం

'నాగస్వరం'

ప్రణవ నాదాలెన్ని ప్రతిధ్వనించినా/ఆదిమ స్వరం నాదే/నాగజాతి రక్త సంతకాన్ని నేను/ధమ్మ పథ బాటసారిని నేను/సత్య 'జ్యోతి 'కిరణాన్ని/నేను 'భీమ'పతాకాన్ని/నాది నాదస్వరం" ఇది ముగింపు కాదు ఆరంభం.కోయి కోటీశ్వరరావు రచించిన "నాగస్వరం" దళిత ఉద్యమానికి ఒక సాహస గీతం, సామాజిక న్యాయానికి ఒక సాహిత్య ఆయుధం. ఈ కవితాసంపుటిలోదళితుల మూలాల ను, వారి సంఘర్షణలను, ప్రతిఘటనలను ఒక ప్రత్యేకమైన శైలిలో కవిత్వీకరించారు కవి. పేదరికం, కుల వివక్షతల మధ్య నుండి విద్యాసాధన ద్వారా మేల్కొన్న ఒక కవి యొక్క వేదనకు అక్షర రూపం నాగస్వరం.



కోటీశ్వరరావు ఒక వ్యవసాయ కూలి కుటుం బం నుండి బయటపడి, సామాజిక అడ్డంకు లను ఎదుర్కొ ంటూ, సాహిత్యం ద్వారా దళిత చైతన్యానికి ఒకసూర్యోదయంగా మారిన కథనం ఇక్కడ ప్రతిధ్వనిస్తుంది. రచయిత తన బాల్యాన్ని వ్యవసాయ కూలిగా గడిపినా, పేదరికం మరియు కుల అణచివేతల మధ్య నుండి విద్య ద్వారా స్వయంగా మరియు సమాజాన్ని మార్చే ప్రయాణానికి నాగస్వరం ప్రతీక సాంప్రదాయి కంగా మంగళకరమైన సంగీతాన్ని ఊదే నాగస్వరం ఇక్కడ దళితుల స్వరానికి ప్రతీక.కోటీశ్వరరావు రచనా శైలి ప్రగతిశీల, కవిత్వంతో కూడిన సాహిత్యం. దళిత అనుభవాలను సజీవంగా తీసుకు వస్తాడు. దళిత జీవితంలోని రోజువారీ అణచివేతలను తెలుగు సాహిత్యంలో దళిత వాస్తవికతను ఇంత తీవ్రంగా ముడివే సిన రచనలు అరుదు. ఇది భారతీయ సమాజంలో ని కుల వ్యవస్థపై ఒక విమర్శ, కానీ నిరాశకు బదులు సామూహిక పోరాటానికి పిలుపు. రచయిత కోయి కోటేశ్వరరావు తన సాహిత్యంతో దళిత మూలాలను గర్వంగా భావించడం, వారి హక్కులకోసం పోరాడటం ఇక్కడ నేపథ్య సందేశం. ఇది సాహిత్యం మరియు సామాజిక ఉద్యమాల మధ్య సంబంధాన్ని నొక్కిచెప్పే ఒక సాహసప్రయత్నం. "నాగస్వరం"ఒక కవితా సంపుటి మాత్రమే కాదు. ఒక సాంస్కృతిక పునరుజ్జీవనం. కోయి కోటీశ్వరరావు దళితుల మనస్తత్వాన్ని, వారి సృజనాత్మక శక్తిని ప్రపంచానికి చూపించాడు. కుల వివక్షను "నాగస్వరం" ధ్వనితో ధ్వంసం చేయాలనే ఆకాంక్షతో కవిత్వానికి ప్రాణం పోసి తెలుగు సాహిత్యంలో దళిత వాస్తవికతకు దారి చూపాడు.వేదంలో ఏముందో తెలియదు గానీ/మా అయ్య స్వేదం లోనే సృష్టి జీవం ఉంది"".అనే వాక్యాలు ప్రాచీన గ్రంథాలపై సవాలుగా నిలుస్తాయి. ఇక్కడ శ్రమ, పొలం, మట్టి, మరియు సామాన్య జీవితం శ్రమైక జీవితంలోని వేదాంతాన్ని చూశాడు రచయిత. రాముడి పాదాలు కంటే, సామాన్యుడైన తండ్రి పాదాలు మట్టిని పరమాన్నంగా మార్చడం అనేది శ్రమజీవుల మహిమను ప్రతిబిం బిస్తుంది. దైవం గుడిలో కాదు, పంట పొలాలలో ఇళ్లలోని అన్న పాత్రలో ఉందిని కవి స్పష్టం చేశారు. సామాజిక వైరుధ్యాలపై తీవ్ర విమర్శ చేస్తూ,కవితలోని కొన్ని పంక్తులు సమకాలీన సామాజిక వ్యవస్థపై కలంకత్తిని జలిపించారు. కులవ్యవస్థ యొక్క అసహ్యకరమైన తీరు పై తీవ్రమైన విమర్శ చేశారు. మన సాంకేతిక పరిజ్ఞానం/ చంద్రుని మీద రహస్యాలను శోధిస్తుంటే/మన సంస్కారం మాత్రం/ఇంకా కులం మలాన్ని వాసన చూస్తుంది. నేటి సాంకేతిక యుగంలో కూడా మనిషి కులము యొక్క అస్తిత్వాన్ని వదలకపోవటం ఎంతటి అమానుశ్రమం అర్థమయ్యేలాగా చెప్పా రు." ఆడతనమే ఆగర్భ శత్రువు/అత్యాచారం జరగని చోటు భూస్థలం అంతా దొరకదు"అని స్త్రీలపై అత్యాచారాలు, లింగ అసమానతలను ఘాతుకంగా బహిర్గతం చేశారు. కాళ్లు చేతులు నరకబడిన/కారం చేడు నువ్వైతే/గుండె పగిలిన చుండూరుని నేను/ దళిత మాత కనుబొమ్మల్ని/ విడదీసే కుంకుమ చెట్టుని/ కూకటి వేళ్లతో పేగులు దాం"/ కుల ఆధిపత్య వ్యవస్థకు వ్యతిరేకంగా దళిత ప్రతిఘటనను చిత్రించారు,కవి కోయి కోటేశ్వరరావు.బలాదూరుగా ఎక్కడెక్కడో తిరిగే నీటి ప్రవాహం/పవిత్ర గంగాజలమవుతుంది కానీ/అమ్మ అంత ఆత్మీయంగా/నేను వండిన అన్నం మాత్రం/ అంటరానిద యింది. అనే పంక్తులు హిందూ సాంప్రదాయంలోని విద్రూపమైన పవిత్రతా భావనలను ఎత్తి చూపుతాయి. నదులు, మంత్రాలు పవిత్రమైనవి కాగా, శ్రమజీవి చేతుల అన్నం "అంటరానిది" అవడం సామాజిక వ్యాధిని బహిర్గతం చేస్తుంది. సమతా పరిమళాలు ప్రసరించే/బోధి వృక్షం పై కూర్చుని/ అసమానతలు, అంతరాలు శాశ్వతం/'కావు' 'కావు' 'కావు'అని/ ఎలుగెత్తి చాటాలని పిస్తుంది. అని అసమానతులపై కవి వేదనను వ్యక్తపరిచారు. పూరి గుడిసెలకు ఆత్మగౌరవ/పోరు పాఠాలు నూరి పోసిన కవీ!/నువ్వు లేకపోతే మాత్రం ఏమైంది?/వర్ణ సమాజం ఒంటిమీద /నీ వాక్యము కరెంటు తీగల పాకుతూనే ఉంటుంది. ప్రముఖ కవి మద్దూరి నాగేష్ బాబు కవిత్వాన్ని యాది చేశారు. సామ్రాజ్యవాద వ్యతిరేకత, కుల విముక్తి, లింగ సమానత్వం, మరియు శ్రమజీవు ల ఆధిపత్యం.అనే నాలుగు స్తంభాలపై నిలిచి, తెలుగు సమాజాని కి ఒక ఆదర్శ ప్రపంచాన్ని ఊహిస్తుంది. కవి యొక్క "నాగస్వరం" ఒక వ్యక్తి యొక్క స్వరం కాదు – ఇది. అణగారిన వర్గాల అన్ని స్వరాల సమ్మిళితం. ఇది చదివే వారిని ప్రశ్నించేలా చేస్తుంది. "మన సంస్కారం ఇంకా కులం మలాన్ని వాసన చూస్తే, చంద్రుడి పై రహస్యాలు ఎందుకు?" ఈ కవిత ఒక యుద్ధగీతం. ఇది భూమికి, శ్రమకు, స్త్రీకి, దళితునికి మరియు మనుషులందరికీ సమర్పించబడిన చైతన్య గీతిక. నేను భీమపతాకాన్ని అంటే డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ చైతన్య పతాకాన్ని, నాది నాగస్వరం అంటే దళిత సాంస్కృతిక ప్రతీక, అని కవి కోటేశ్వరరావు తన గుండెల్లోని తిరుగుబాటును ప్రకటించారు."అవమానాల నిప్పును పుక్కిట పట్టిన కవిత్వం"ఈ నాగస్వరం కోటి గొంతుల స్వరమేల అవుతుందని ఆకాంక్షిస్తూ కోటికి శతకోటి అభినందనలు తెలియజేశారు. ప్రొఫెసర్ శిఖాముణి."పొలిమేరల ఆవలి నుండి వినిపించే పొలికేకలు"కోయి కోటేశ్వరరావు కవిత్వంలో దుఃఖ ముంది. ఆగ్రహం ఉంది నిరసన ఉంది ప్రేమ ఉంది .వీటన్నిటిని వ్యక్తపరచటానికి ఎక్కువ సందర్భాలలో వ్యంగ్యాన్ని సాధనంగా ఎంచుకున్నాడని కలేకూరి ప్రసాద్ ముందుమాటలో తెలుస్తుంది. ప్రముఖ దళిత సాహితీ విశ్లేషకులు జి.లక్ష్మీనరసయ్య మాటలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తాత్వికతకు కవిత్వ రూపమి చ్చిన విలువైన పుస్తకం "నాదస్వరం"అని కోయ కోటేశ్వరరావు తాత్విక కవిత గీతికను వివరించారు.

పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

ట్రంప్ ఇండియాను వదలలేదు

భారత్ మీద 26 శాతం సుంకం. విచ్చలవిడితనానికి పరాకాష్ట.. మోడీ తోస్నేహం విలువకు తిలోదకాలు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న అను అనుకున్నది చేశాడు. పన్నుల విషయం భారతదేశాన్ని కూడా వదలలేదు. 26% భారత్ మీద సుంకం వేసేశాడు. మన ఉత్పత్తులను అమెరికాలో చేస్తే సుంకం జీరో నట, వివిధ దేశాల ఆటోమొబైల్స్ ఉత్పత్తుల మీద 25% మినిమం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటన చేశారు ప్రపంచం అనుకున్న విధంగానే ఏప్రిల్ 2 రాత్రి తన ప్రకటన చేశాడు. అమెరికా పరిశ్రమకు ఏప్రిల్ 2ను పునర్జన్మగా ట్రంపు పేర్కొన్నాడు! ఒకవైపు ట్రేడ్ సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ వాటిని పక్కనపెట్టి తన చిత్తం వచ్చిన విధంగా సుంకాలను ప్రకటించాడు. భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ట్రంప్‌కు మంచి మిత్రుడు అని తెలిసి కూడా ఎక్కడ కూడా కనీసం వెసలు బాటు ఇవ్వలేదు. ఇక్కడి నుంచి చదువుకోడానికి వెళ్లిన విద్యార్థుల పట్ల కూడా ఆయన వ్యవహారం పూర్తిగా అవమానకరంగా ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఉద్యోగాల కోసం వెళ్లిన వారి పరిస్థితి అంతే ఉంది!కడుపులో బిడ్డకు కూడా అక్కడ పౌరసత్వం ఇచ్చే పరిస్థితి లేదు. అసలు ట్రంపు ఏం సాధించాలని అనుకుంటున్నాడు? ఇప్పటిదాకా తెలిసే పరిస్థితి భారతదేశపు లేదు. దేశంలో మైనారిటీల పట్ల పీఎం నరేంద్ర మోడీ ప్రభుత్వ వ్యవహారం, వక్ఫ్ బోర్డులో సవరణ బిల్లును తీసుకొచ్చి ఆమోదింప చేసుకోవడంలోనే స్పష్టంగా కనిపిస్తున్నది. అమెరికా వ్యవహారంపై ఒక్కసారి కూడా పార్లమెంటులో సమావేశాలు జరుగుతున్న సందర్భంలో పీఎం నరేంద్ర మోడీ అయినా విదేశీ శాఖ మంత్రి అయినా ఎవరూ ఒక్కమాట మాట్లాడ రు. అంతర్జాతీయంగా అమెరికా ఇండియాను అవమానాలకు గురి చేసే విధంగా మాట్లాడుతున్నది.

స్నేహం విలువ నివ్వని ట్రంప్

ట్రంప్ అయితే కనీస స్నేహం యొక్క విలువను కూడా ఇవ్వలేదు. భారత్‌పై అత్యంత భారం భారీగా సుంకాల విధించడంలో అంతర్యం ఏమిటో స్పష్టంగా పేర్కొన్నా డు. తన దేశం యొక్క శ్రేయస్సే తనకు ముఖ్యమైన విధంగా మాట్లాడాడు. అటు ఉక్రెయిన్ రష్యా యుద్ధం విషయంలోనూ కూడా ట్రంపు శాంతిని కోరుతూ యుద్ధం ఆపాలని పేర్కొనడం దయ్యాలు వేదాలు చెబుతున్నట్లే ఉందంటే అతిశయోక్తి కాదు

సంపద కోసం దుర్బుద్ధి.

మరోవైపు ఉక్రెయిన్‌లో ఉన్న సంపదను ఆక్రమణ చేసుకోవాలి, అనే దుష్ట బుద్ధితో పుతిన్, అలాగే ట్రంప్ కూడా ఉన్నారు. ఇక గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆగడం లేదు. అక్కడ కూడా సంపదపై కన్నేసిన ట్రంపు గాజాను ఖాళీ చేయి ంచే పనిలో ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి నేతన్యహు మద్దతిస్తున్నాడు. గాజాలో మానవ సహాయాన్ని కూడా అడ్డుకుంటున్నారు. అధ్యక్షుడు ఉక్రేన్ అధ్యక్షుడు జైలన్స్‌కి మాత్రమే ట్రంప్‌కు ధీటుగా సమాధానం ఇస్తున్నాడు. తన దేశ పరిరక్షణ తనకు ముఖ్యమని జెలన్స్‌కి పేర్కొంటున్నా డు. మరోవైపు ఇరాన్ అధ్యక్షుడు ఖమేని కూడా ట్రంప్ కు గట్టి హెచ్చరికనే చేయడం జరిగింది. యూరప్ అంతా అటు సౌదీ అరేబియా అంతా ప్రస్తుతం వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ట్రంప్ తల తిక్క పనులు ఇప్పుడు తోటి వారికి కూడా ఇబ్బంది అనే విధంగా పరిస్థితి ఉన్నదంటే అతిశయోక్తి కాదు. ట్రంపు ప్రమాణ స్వీ కారం చేసిన నాటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచం అంతా నిరసన భావంతో చూస్తున్నది. ఎక్కడి వారు అక్కడ ట్రంపు నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.

మోడీజీ అఖిల పక్షం పిలువండి.

ఇప్పటికైనా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా విషయంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి మాట్లాడాలి. అమెరికా విధానాల పట్ల ఒక నిర్ణయాన్ని తీసుకోవాలి. తన ద్వారా తప్పుతే ఆయిల్ కొనుగోల్ల ను నేరుగా ఇరాన్, రష్యాలనుంచి దిగుమతి చేసుకునే పరిస్థితిని ట్రంపు అడ్డుకునే విధంగా స్పష్టంగా కనిపిస్తుంది. చైనాతో వ్యాపార సంబంధాలను ఇండియాతో మెరుగుపరచుకోవడం, పెంచుకోవడం, కూడా ట్రంప్ కు ఇష్టం లేదు. నేపద్యంలో తప్పనిసరిగా దేశం యొక్క ప్రతిష్ట కు ,ఆర్థిక పరిస్థితులకు, రెవెన్యూ, ఎగుమతి,దిగుమతులకు సంబంధించిన విషయం కాబట్టి అఖిలపక్షం పిలిచి నరేంద్ర మోడీ మాట్లాడాలి ప్రపంచమంతా, దేశాలు ఇప్పుడు ట్రంప్‌కు వ్యతిరేకం గా నిలబడుతున్నాయి. అటువంటప్పుడు భారత ప్రభుత్వం కూడా దీనిపై కచ్చితమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ట్రేడ్ డీల్ సంప్రదింపులుపై గౌరవం లేదు

ట్రేడ్ డీల్ మీద ఒకవైపు సంప్రదింపులు జరుగుతున్న ప్పటికీ, వాటి మీద రెస్పెక్ట్ లేదు!కనీస ఓపిక లేకుండా అవకాశం ఇవ్వకుండా బుధవారం అర్ధరాత్రి భారత్ పై 26% సుంకం విధిస్తూ ట్రంపు ప్రకటన చేయడం ఆందోళనకర పరిస్థితిని, అమెరికా తో మనకు వచ్చి పడే ముప్పును చెప్పకనే చెబుతుంది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్. విశ్లేషకులు,
9951865223,

జన్మభూమిలో

పుణ్యభూమిలో హత్యలు
జన్మభూమిలో ఆత్మహత్యలు
ప్రతిచోటా ప్రమాద ఘంటికలు
ప్రతిపూటా విషాద ఖండికలు
వ్యధాభరిత భాధల్తో సహజీవనం
అగాధాల గాధల్తో సదాజననం
ఊరిలో వాడలో
నరికివేత మందుపాతర
నగరిలో పేటలో
హింశనణచ హింసరచన
జీవితం
అమూల్యమో నరకతుల్యమో
అర్థంగాని ప్రశ్న
ఇంతకి పెనువిలయం సృష్టికర్త ఎవరూ
జడిగా వదలని అలజడి
వడిగా కదిలిన పెనుసుడి
ఉన్మత్తమత్త ఉగ్రవాదాల హుంకరింపులు
పర్జన్యగర్జ పద్మవ్యూహాల మోహరింపులు
పచ్చకాగితాల్లా ఉత్తర్వుల ఉల్లంఘన
చెత్తబుట్టి చేరిన ఆంక్షల అసమర్థన
సక్రమాల సడియెరుగని
అష్టావక్రుల వక్రభాష్యాలు
అక్రమాల తడిఆరిన
శిష్టారహితుల వితండవాదాలు
ఈ రాక్షస క్రీడాంశంలో
ఈ భక్షిత పాక్యాంశంలో
ఎవరిదిఎత్తో ఎవరుచిత్తో
ఎవరిదిజిత్తో ఎవరుకించిత్తో
కాలుష్యం కబళించని కాంతిపుంజం
ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన మనోరంజం
స్తబ్దతను చేదించే శాంతిరెక్కలు
వాహ్యాలిగా విహరిస్తే

కోటం చంద్రశేఖర్
9492043348

చుక్కలతో చెబుతా

చుక్కలతో చెబుతా
చెంతకు రమ్మని చక్కదనాలు
చూపమని
తారకలతో అంటా
మా ఇంటికొచ్చి గోడలపై
నివసించమని
నక్షత్రాలతో చెపుతా
మాగడప ముందుకొచ్చి ముగ్గుల్లో
కూర్చోమని
భాసంతులతో వేడుకుంటా
మా ఆడువారినుదుటకెక్కి
వెలుగులు చిమ్మమని
ఉడువులతో అభ్యర్థిస్తా
రవ్వలు చిందమని కళ్ళకు
ఆనందమివ్వమని
భములతో కోర్కెతెలుపుతా
చంద్రుడులేనప్పటికి వజ్రాల్లా
వెలుగమని
రిక్కలతో చెప్పుతా
నా మదిలోదూరి తళుకులు
చిందమని
తారలతో విన్నవించుకుంటా
నా అక్షరాలనధిరోహించి
కవితలను వెలిగించమని

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

ఉపగ్రహ ఆధారిత అంతర్జాలం అంటే ?



మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి ఈ మధ్య కాలంలో జియో, ఎయిర్టెల్ టెలికాం సంస్థలు ఎలోన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయనే వార్తల నేపథ్యంలో అసలు ఈ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అంటే ఏమిటి? దీని ఉపయోగాలు, మన ముందున్న సవాళ్లు గురించి పరిశీలిద్దాం.

ఉపగ్రహ ఇంటర్నెట్:

డిజిటల్ యుగంలో డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి, చేరికను ప్రోత్సహించడానికి ఇంటర్నెట్ కనెక్టివిటీలో ఉపగ్రహాల పాత్ర చాలా ముఖ్యమైనది. ఉపగ్రహ ఇంటర్నెట్ అనేది కమ్యూనికేషన్ ఉపగ్రహాల ద్వారా అందించబడిన ఇంటర్నెట్ యాక్సెస్. ఇది అధిక వేగాన్ని కొనసాగించగలిగితే దానిని శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ అంటారు. ఇది సాంప్రదాయ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాలకు చేరుకోవడం ద్వారా ప్రపంచ ఇంటర్నెట్ కనెక్టివిటీకి మద్దతు ఇచ్చే శక్తివంతమైన సాంకేతికతగా మారింది. ఉపగ్రహాల సహాయంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కనెక్ట్ అయి ఉండి వారికి అవసరమైన ఆన్‌లైన్ సేవలను పొందవచ్చు.

ప్రయోజనాలు:

ఇది చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఇప్పటివరకు ఇంటర్నెట్ సేవలు అందని మారుమూల, గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ అందిస్తాయి. స్థిర ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు లేకుండా తరచుగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లేవారికి, వ్యాపారాలు, ప్రభుత్వ సంస్థలు, హై స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్ అవసర మయ్యే వ్యక్తులకు, సమాచార ప్రసారానికి, ప్రభుత్వ సంస్థలను అనుసంధానించ డానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మరొ ముఖ్య ప్రయోజనం దీని విశ్వస నీయత, స్థిరత్వం. ప్రకృతి వైపరీత్యాలు, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన నెట్‌వర్క్‌ల మాదిరిగా కాకుండా ఉపగ్రహ కనెక్షన్‌లు భూమిపై భౌతిక అడ్డంకుల వల్ల ప్రభావితం కావు. సవాలుతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరా యంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆస్వాదించవచ్చు. మారుమూల ప్రాంతాల ప్రజలు పట్టణ కేంద్రాలలో ఉన్నట్లే అదే ఇంటర్నెట్ సేవలను పొందేందుకు వీలు కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గిస్తాయి. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. కమ్యూనికేషన్ కార్యకలాపాలకు స్థిరమైన కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది.

శాటిలైట్ ఇంటర్నెట్ అంటే ?

ఉపగ్రహ ఆధారిత అంతర్జాలం వినియోగదారులకు ఇంటర్నెట్ సేవలను అందించడానికి భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. కేబుల్స్ లేదా ఫోన్ లైన్లను ఉపయోగించే సాంప్రదాయ ఇంటర్నెట్ కనెక్షన్ల మాదిరిగా కాకుండా ఉపగ్రహ ఇంటర్నెట్ సిగ్నల్స్ వినియోగదారుల స్థానంలో ఇన్‌స్టాల్ చేయబడిన ఉపగ్రహ డిష్‌కు నేరుగా సంకేతాలను పంపుతాయి. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహానికి ఇంటర్నెట్ సిగ్నల్‌ను పంపుతారు. అది వినియోగదారులకు తిరిగి వచ్చి వారి ఉపగ్రహ డిష్ ద్వారా సంగ్రహించబడుతుంది. డిష్ వినియోగదారుడి మోడెమ్‌కి కనెక్ట్ చేయబడుతుంది. ఇది చివరకు వారి కంప్యూటర్‌ను ఇంటర్నెట్ సిగ్నల్‌కు కనెక్ట్ చేస్తుంది. ఈ ప్రక్రియ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌కు తిరిగి వెళ్లి ప్రతిసారీ పునరావృతమవుతుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ సాంకేతికత భూమిపై ఉన్న ఒక కాంపాక్ట్ డిష్ ద్వారా డేటా ట్రాన్స్‌మిషన్, రిసెప్షన్‌ను అనుమతిస్తుంది. ఇది భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో కమ్యూనికేట్ చేస్తుంది. ఈ ఉపగ్రహం భూమిపై నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశానికి డేటాను ప్రసారం చేయడానికి, స్వీకరించడానికి బాధ్యత వహిస్తుంది. నాక్ అనేది ఇంటర్నెట్ లేదా ప్రైవేట్ నెట్‌వర్క్‌కు అనుసంధా నించబడి ఉంటుంది. తద్వారా ఇంటర్నెట్‌కు చేరుకునే ముందు ఉపగ్రహ డిష్ , కక్ష్యలో ఉన్న ఉపగ్రహం మధ్య అన్ని కమ్యూనికేషన్‌లకు మధ్యవర్తిగా పనిచేస్తుంది.

ఉపగ్రహాల పాత్ర:

ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది. ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకెనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్‌స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్‌ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచుతారు. దీని ఫలితంగా ఉపగ్రహం భూమి చుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో లేదా ఒక రోజులో పూర్తి చేస్తుంది. భూస్థిర ఉపగ్రహాలు ప్రత్యేకంగా భూమి యొక్క భూమధ్యరేఖకు నేరుగా 22,300 మైళ్ల ఎత్తులో ఉంచబడతాయి. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో కదులుతుంది. ఇది సెకనుకు 1,86,000 మైళ్ళు. అయితే కక్ష్యలో ఉన్న ఉపగ్రహం భూమి నుండి ఉండే ఈ దూరాన్ని నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్‌కు, అక్కడనుండి ఉపగ్రహా నికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్‌కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను.

ఇది వేగవంతమైనదా?

ఉపగ్రహ ఇంటర్నెట్ దాని విస్తృత కవరేజీకి ప్రసిద్ధి చెందింది. ఇది గ్రామీణ లేదా చేరుకోవడానికి కష్టతరమైన మారుమూల ప్రాంతాలలోని వినియోగదారులకు ప్రసిద్ధ ఎంపికగా మారింది. ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ లేదా ఫైబర్-ఆప్టిక్ కనెక్షన్‌ల వలె వేగంగా ఉండకపోవచ్చు. కానీ సాంకేతికతలో పురోగతులు ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం, విశ్వసనీయతను మెరుగుపరిచాయి.

సవాళ్లు పరిమితులు:

ఉపగ్రహ ఇంటర్నెట్ యొక్క ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్‌లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. ఇది భూసంబంధమైన నెట్‌వర్క్‌లతో పోలిస్తే నెమ్మదిగా కనెక్షన్ వేగానికి దారితీస్తుంది. ఇది ముఖ్యంగా ఆన్‌లైన్ గేమింగ్ లేదా వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి రియల్-టైమ్ కమ్యూనికేషన్ అవసరమయ్యే కార్యకలాపాలపై ప్రభావం చూపుతుంది. పరికరాలు, సేవా ప్రణాళికల ఖర్చు, సెటప్ చేయడానికి సాధారణంగా ఉపగ్రహ డిష్ పరికరాలు, ఇన్‌స్టాలేషన్ ఫీజులు, నెలవారీ సబ్‌స్క్రిప్షన్, ఖర్చులలో ప్రారంభ పెట్టుబడి అవసరం. పరిమిత ఆర్థిక వనరులు కలిగిన వ్యక్తులు లేదా వ్యాపారాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మన దేశంలో చాలా ఖరీదైనది కావచ్చు. అయితే ఇప్పుడు గతంలో వలే కాకుండా చాలా ఇంటర్నెట్ ప్రొవైడర్లు చిన్న మరింత కాంపాక్ట్ పరికరాలను అందిస్తున్నారు. వీటికి మోడెమ్, వైర్‌లెస్ రౌటర్, నెట్‌వర్క్ కేబుల్‌తో మాత్రమే అవసరం. బ్యాండ్‌విడ్త్ పరిమితులు, జాప్యం సమస్యలు, వాతావరణ జోక్యం, సిగ్నల్ అంతరాయాలు, అధిక ఖర్చులు, పరిమిత లభ్యత, ఇన్‌స్టాలేషన్ సంక్లిష్టత, పరికరాల అవసరాలు, డేటా పరిమితులు, వేగ వైవిధ్యాలు, భద్రతా సమస్యలు, గోప్యతా ప్రమాదాలు ఉపగ్రహ ఇంటర్నెట్ యొక్క కీలక సవాళ్లు. ఈ అడ్డంకులు సజావుగా కనెక్టివిటీకి ఆటంకం కలిగిస్తాయి. ఇది జాప్యం, బ్యాండ్‌విడ్త్ పరిమితులు, వాతావరణ జోక్యం, అధిక ఖర్చులు, సైబర్ భద్రతా దుర్బలత్వాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్‌విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగించవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉపగ్రహ ఇంటర్నెట్‌కు అవసరమైన పరికరాలు, ఉపగ్రహ డిష్ సంస్థాపనతో సహా ఖరీదైనవి కావచ్చు. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్-ఆఫ్-సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. కొంతమంది ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రొవైడర్లు డేటా పరిమితులు లేదా వినియోగ పరిమితులను విధిస్తారు. ఉపయోగించగల డేటా మొత్తాన్ని పరిమితం చేస్తారు. ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగిం చడం వల్ల అంతరిక్ష శిథిలాల గురించి ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తాయి.

ఉపగ్రహాల విస్తరణల సంఖ్య పెరగడం వలన పరిమిత రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రం కోసం పోటీ తీవ్రమవుతుంది. ఉపగ్ర

రాజీవ్‌గాంధీ పార్క్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలి

కాప్రా, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : మీర్పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ లో ని రాజీవ్ గాంధీ పార్క్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని బిజెపి డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ గురువారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంప్రదీప్ మాట్లాడుతూ మీరు కాలనీ డివిజన్లోని రాజీవ్ గాంధీ పార్క్ లో గత 6 నెలల నుండి మరమ్మతుల కొరకు పార్కు లో వాకర్స్ ను నిలిపివేయడం జరిగింది. ఇప్పటివరకు ఎలాంటి పనులు పూర్తి కాలేదు. దాదాపు 20 కాలనీల వాకర్స్, సీనియర్ సిటిజన్స్, మహిళలు ఇబందికి గురవుతున్నారు. పిల్లలకు స్కూల్ కి హాలిడేస్ రావడంతో పార్క్ లేక వాళ్ళ సంతోషనికి దోరం ఆవుతున్నారు. ఈ పనులను వెంటనే పూర్తి చేసి వాకర్స్కు గాని పిల్లల గాని ఆరోగ్యంగాను హాల్లాదకరంగా ఉంటుంది. కావున వెంటనే పార్కు పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి బిజెపి జిల్లా కౌన్సిల్, సూర్య ప్రకాష్, జంగా బాలరాజ, తాళ్లపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే గౌరవ వేతనం అందించాలి

జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : సమగ్ర కుటుంబ సర్వే గౌరవ వేతనం అందించాలని తపస్ జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ కోరారు. ఉపాధ్యాయులు నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే గౌరవ వేతనాన్ని ఉపాధ్యాయుల ఖాతాలలో జమ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే సమగ్ర కుటుంబ సర్వే గౌరవ వేతనం ఉపాధ్యాయుల ఖాతాల్లోజమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారని సునీల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయుడు, రాష్ట్ర బాధ్యులు కర్ణాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం భగీరథ కార్మికుల నిరసన

న్యాల్‌కల్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : 8 నెలలుగా గౌరవ వేతనాలు అందక పోవడంతో మండలంలోని మిషన్ భగీరథ కార్మికుల నిరసన మూడవ రోజు గురువారం యధావిధిగా కొనసాగించారు. విధులను బహిష్కరించడంతో భగీరథ నీటి సరఫరా నిలిచి పోయింది. కార్మికులు మండలంలోని రాఘవపూర్ మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద ధర్నా చేపట్టారు. 25 గురు కార్మికులు విధులను బహిష్కరించడంతో న్యాల్ కల్, ఝరాసంఘం మండలాల్లోని 75 గ్రామాల్లో నీటి సరఫరా నిలిచి పోయింది. మూడు రోజులుగా సరఫరా నిలిచి పోవడంతో గ్రామాల్లో ఎద్దడి నెలకొంది. సంబంధిత అధికారులు భగీరథ కాంట్రాక్ట్ తో చర్చించి వెంటనే గౌరవ వేతనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన విరమించే ప్రసక్తే లేదని కార్మికులు స్పష్టం చేశారు. ఆందోళన చేపట్టిన వారిలో రాములు, గోపాల్ రెడ్డి, బిచ్చప్ప, రాకేష్, నర్సింలు, కృష్ణ, సురేష్, శ్రీపాల్ రెడ్డి, రాజు, తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కలెక్టరేట్ లో నిర్వహించారు. అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం సంగతి జరుగుతుందని తెలిపారు. అన్యాయాన్ని ఎదురించేందుకు దొడ్డి కొమురయ్య పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని సరోజ,తహసిల్దార్ మల్లికార్జున్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

- హెచ్‌సీయూ భూముల వేలం ఆపాలి
- ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించండి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు

తాండూరు, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం తాండూరు పట్టణంలో ని మంతడి పాండయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కేవీపీఎస్ వికారాబాద్ జిల్లా స్థాయి సమావేశానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రాయల నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి. స్కైలాబ్ బాబు హాజరై మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్య కపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే, అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు .కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు, జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, పాస్టర్ కోర్టు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రేవంత్ రెడ్డి సర్కార్ ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి లాగా వేలం వేస్తుందన్నారు. ఆ భూముల రక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులను పోలీసుల అక్రమ అరెస్టులు తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నారని దీనిని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు మహిపాల్ మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు. కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడు తుందన్నారు. యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు. కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, లాలయ్య, శివకుమార్, శేఖర్, రమేష్, వేణుగోపాల్, ఉలెందర్ యాదగిరి, చంద్రయ్య, రమేష్, నర్సమ్మ, బందెప్ప, నర్సప్ప, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములను కాపాడుకుందాం

మొయినాబాద్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడుకుందాం అని చెప్పి మరి ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ భూములు కనబడట్లేదని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మొయినాబాద్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డితో కలిసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ యందు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూములను వేలం వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను కుతంత్రాలను అడ్డుకొని ప్రభుత్వ భూములను కాపాడుకుందామన్నారు. హెచ్ సి యు భూముల పరిరక్షణకై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని వారు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మరిపించేందుకే రేవంత్ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వారు తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలకు తాగేందుకు మంచినీరు, కరెంటు, రైతుబంధు లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. బి ఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ హాయంలోనే ప్రజలు అంతా ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ పాలనలో ప్రజలు, రైతులు హరిగోశ పడుతున్నారని వారు ఆరోహించారు. టిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వెనుకాడమని వారు హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ యందు ఆ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రవి యాదవ్, అంజయ్య గౌడ్,బాలరాజ్, జయంత్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మొర శ్రీనివాస్, పిఎసిఎస్సి మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్, కొత్తపల్లి తిరుపతిరెడ్డిఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రవూఫ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బుల్కాపురం రాజు, టిఆర్ఎస్ నాయకులు కృష్ణ, పరమేష్ ఈశ్వర్,శ్రీనివాస్, రాము, శ్రీరాములు, మల్లేష్ యాదవ్, చాకలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేసిన జెడ్పి సీఈవో

శివ్వంపేట, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : మండల కేంద్రమైన శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం జెడ్పి సీఈవో ఎల్లయ్య సందర్శించి, కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిరుద్యోగ యువకులకు సంబంధించిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి అర్హులైన ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీలు అలాగే ఆర్థికంగా వెనకబడిన ఓసీలు ఈనెల 14గవ తేదీ లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈఓ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రంగాచార్యులు, ఎంపీడీవో నాగేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మేడిపల్లి ఫార్మా భూముల సర్వేలో తీవ్ర ఉద్రిక్తత

- అధికారులను అడ్డుకున్న అసైన్డ్, పట్టా భూముల రైతులు
- 200 మంది పోలీసు బలగాలతో సర్వేకు పూనుకున్న అధికారులు
- రైతుల అరెస్టుతో ఉద్రిక్త వాతావరణం

యాచారం, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : తమ పట్టా భూములపై కోర్టులో స్టే ఉండగా హద్దురాళ్లను ఎలా ఏర్పాటు చేస్తారని రైతులు రెవెన్యూ అధికారులను అడ్డుకోవడంతో మేడిపల్లి నక్కర్త గ్రామంలో భూసర్వేలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం అసైన్డ్, పట్టా భూములను సేకరించి పరిహారం సైతం అందజేసింది. ఆ భూములలో సర్వే నిర్వహించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయడానికి ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, యాచారం తహసీల్దార్ అయ్యప్ప, రెవెన్యూ సిబ్బందితో డీసీపీ సునీతా రెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఎసీపీ కేవీపీ రాజు తోపాటు మరో ఇద్దరు ఏసీపీ లు 8 మంది సీఐల ఆధ్వర్యంలో దాదాపు 200 మంది పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు నడుమ గ్రామంలోకి చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న బి ఆర్ ఎస్ పార్టీ యాచారం మండల ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శివలీల రమేష్, బిఆర్ఎస్ నాయకులు సాయి, ఫార్మా వ్యతిరేక పోరాట సంఘం నాయకులు కానమోని గణేష్, రైతులకు అండగా నిలిచారు. దీంతో గ్రామంలోని రైతులు తమ పట్టా భూముల్లోకి అధికారులు ఎలా వస్తారని నిలదీశారు. అధికారులను ప్రశ్నిస్తుండగా పోలీసులు రైతులను అరెస్టు చేయడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పట్టా భూముల పై కోర్టులో స్టే ఉందని వాటి వద్దకు వస్తే ఊరుకునేది లేదని రైతులు స్పష్టం చేశారు. పరిహారం చెల్లించిన భూములలో హద్దురాళ్లను ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. అదేవిధంగా అసైన్డ్ భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లను ఇస్తామని నేటి వరకు ఇవ్వలేదని, పొజిషన్ సైతం చూయించలేదని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే భూములలో అడుగుపెట్టాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే 60 రోజుల్లోగా సర్వే పూర్తి చేసి హద్దురాళ్ళ ఏర్పాటు చేస్తామని అధికారులు వెల్లడించారు.

చట్టబద్ధంగా వ్యవహరించండి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

పెబ్బేరు, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : పెబ్బేరు ఎస్సై గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. పెబ్బేర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి. యుగంధర్ రెడ్డి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ పెబ్బేరుకు బదిలీపై వచ్చారు. గతంలో పెబ్బేరు ఎస్సైగా పనిచేసిన హరిప్రసాద్ రెడ్డి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ప్రజలను కోరారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- బిజెపి, సిపిఎం నాయకులు అరెస్ట్

ఉప్పునుంతల, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిజెపి సిపిఎం నాయకులు హెచ్చరించారు హైదరాబాద్ హెచ్ సి యు 400 ఎకరాల భూమి విషయంలో పోరాడుతున్న బీజేవైఎం సిపిఎం నాయకులను ఉదయం 6 గంటలకే అక్రమంగా అరెస్టు చేసి ఉప్పునుంతల మండల స్టేషన్ కి తరలించారని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ విధంగా అయితే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి ఇబ్బంది పెడుతుందని అంతకంటే ఎక్కువగా ఇబ్బందులు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అరిచి గగ్గోలు పెట్టినా మీకు ఇప్పుడు అది గుర్తులేదా అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడానికి ఏది పడితే అది అమ్మడానికి సిద్ధమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకింతైన జ్ఞానం ఉందా కేవలం అధికారం నిలుపుకోవడానికి ప్రతిపక్ష నాయకులను అణిచివేయాలని చూస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని వారన్నారు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ పరిధించిన వారిలో సిపిఎం నాయకులు చింతల నాగరాజు బీజేవైఎం మండల నాయకుడు రాజు ముదిరాజ్ వారితో పాటు శ్రీకాంత్ శివ తదితరులు ఉన్నారు

జిల్లాలోనే అతిపెద్ద ఫర్నిచర్ షోరూం ప్రారంభం

మోమిన్‌పేట, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి సమీపంలో శ్రీ వీరభద్ర ఫర్నిచర్ షోరూమ్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్ర ఫర్నిచర్ యాజమాన్యం మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలోని ఎక్కడలేని విధంగా అన్ని సౌకర్యాలతో శుభకార్యాలకు, ఆఫీస్ ఫర్నిచర్, ఇంటి అవసరాలకు సరసమైన ధరలకే లభిస్తాయని అన్నారు. ఇందులో బజాజ్ ఈఎంఐ సౌకర్యం అందుబాటులో ఉందని అన్నారు. వికారాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు., ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పదిగళ్ల అశోక్, ధరూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, ఏబ్బనూరు మాజీ సర్పంచ్ పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,యువ నాయకుడు సుభాన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎం డి హఫీజ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాలె గాయత్రి లక్ష్మణ్, నాగేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పైసా వసూల్

- కంప్యూటర్ ఆపరేటరే బాస్
- పైకం పడందే ఫైల్ కదలదు
- ప్రతి పనికో రేటు లేదంటే పని లేటు
- కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు

ప్రభుత్వంతో పని చేయించుకోవడం మన హక్కు.దాన్ని లంచంతో కొనొద్దు..'అంటూ రాగూర్ సినిమాలోని ఈ డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. కానీ సినిమా చూసినంత వరకే అవినీతిపై పోరాడాలనే భావన ప్రజల్లో ఉంటుంది. ఆ తర్వాత షరా మామూలే. లంచం తీసుకోవడం ఎంత నేరమో.. లంచం ఇవ్వడం అంతకన్నా పెద్ద నేరం. అభివృద్ధికి, మంచి పరిపాలనకు ప్రధాన శత్రువు ఎవరో కాదు.. అవినీతి. అలాంటి అవినీతిని నిరోధిస్తేనే భవిష్యత్తు బాగుంటుంది. ఎంత చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు మారడం లేదు.

మొగుడంపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి)
డబ్బులు ఇస్తే కానీ కార్యాలయాల్లో పనులు జరగడం లేదు. ప్రతీ పనికి ఒక రేటు కట్టి ఆ డబ్బు ముట్టేవరకు బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు.

మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వసూళ్ల దందా..

జహీరాబాద్ నియోజకవర్గం మండల కేంద్రమైన మొగుడంపల్లి తహసీల్దార్ కార్యలయంలో ముడుపులు లేనిదే ఎటువంటి పనులు జరగడం లేదని కొన్నిరోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మొగుడంపల్లీ తహసీల్దార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.మామూళ్లు ఇవ్వనిదే అక్కడ ఏ పనులు జరగవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో కార్యాలయంలో అధికారులు,సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు తెలుస్తోంది. అటెండర్ నుంచి మొదలు పెడితే అధికారుల వరకు ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలం పరిధిలో ధనసిరి గ్రామంలో ఉన్న ఆహార భద్రతా కార్డులో నుండి పేరును తొలగించటానికి వెయ్యి నుండి అయిదు వేల వరకు దండుకున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.మరో అధికారి కిందిస్థాయి అధికారైనప్పటికీ అంతే తానే నడిపిస్తున్నట్టు ప్రతి పనికి ఓ రేటు పెట్టి వసూళ్లకు పాల్పడుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆపరేటరే బాస్..

మండల కేంద్రమైన మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ నవీన్ రెడ్డి మధ్యవర్తిత్వం (మీడియడటర్)గా నడిపిస్తున్నారు. రేషన్ కార్డు లో పేరు తొలగించలన్న, ఓటరు ఐడి నమోదు చేయాలన్న, భూముల రిజిస్ట్రేషన్లు చేయాలన్న ముందుగా కంప్యూటర్ ఆపరేటర్ ను సంప్రదించాల్సిదే. తాహసిల్దార్ కార్యాలయంలో పని కావాలంటే ముందుగా కంప్యూటర్ ఆపరేటర్ ను సంప్రదించి ఏ పనికి ఎంత లంచం ఇవ్వాలో మాట్లాడిన తర్వాత ఆపరేటర్ తాహల్దారును సంప్రదించి రేటు ఓకే అయితే పనులు ప్రారంభిస్తారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. 2024 మొగుడంపల్లి శివారులో ఉన్నా ఆరు ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేయమంటే భూమి కోర్టు కేసులో ఉందని రిజిస్ట్రేషన్ చేయమని చెప్పి ఆఫీస్ సమయం అయిపోగానే రూ.20 వెలు లంచం తీసుకొని పని పూర్తి చేసినట్లు బాధితుడు చెప్తున్నాడు. ఈమధ్య రేషన్ కార్డు లోని పేరు తొలగించడానికి రూ.2 వెలు తీసుకున్నట్లు మరో బాధితుడు ఆరోపిస్తున్నారు. రూ. 2 వెలు తీసుకున్నట్లు తన దగ్గర ఆధారం ఉందని సదరు బాధితుడు తెలిపాడు.కార్యాలయంలో ఎ రికార్డ్ అవసరం ఉన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే కంప్యూటర్ ఆపరేటర్ నవీన్ రెడ్డి నాకు ఎలాంటి సంబంధం లేదు తహసిల్దార్ చెబితేనే చేస్తున్నానని చెబుతున్నట్లు సంబంధిత బాధితులు ఆరోపించారు. చాలాకాలంగా తహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్గా పనిచేస్తూ లక్షల రూపాయలు లంచాలు తీసుకున్నట్లు మొగుడంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి లంచాల బారి నుంచి తమను రక్షించాలని మొగుడం పల్లి మండల బాధితులు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం సదాశివపేట మండల పరిధి వెంకటాపురం మార్కండేయ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, వెంకటాపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు ప్రభు,నవీన్, కృష్ణ గౌడ్,నర్సింలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై పట్టింపేది..?

- చౌరస్తాలో పేరుకుపోతున్న చెత్తాచెదారం
- దుర్గంధంతో ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

చిన్నంబావి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారు, వెల్టూరుకు వెళ్లే రహదారి పక్కన పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించే స్థానిక గ్రామస్తులు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకు పక్కనే చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, కుళ్లిపోయిన కూరగాయలను పడవేయడంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. దోమలు వృద్ధి చెంది జ్వరాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోనే కాకుండా గ్రామాలలో కూడా పారిశుద్ధ్య నిర్వహణ పనులపై అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత అన్ని గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు లేరు. సర్పంచులు లేక, అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి పేరుకుపోయిన పారిశుద్ధ్యాన్ని వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతి జర్నలిస్టుకు ఒక ప్లాట్

- భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : నారాయణపేట నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టుల స్థితి గతులు మారుస్తానని వారి సంక్షేమానికి కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులతో సమా వేశం అయ్యారు.ఈ సంద ర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయ ణపేట నియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వా ర్థంగా పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధితో పాటు, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొ న్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్లాట్లు ఇచ్చే విధంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తున్నామని తెలిపారు. దీనితోపాటు నియోజకవర్గంలో దీర్ఘకా లికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసు కుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో చదువుకు దూర మైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం, పేదల వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. నియోజక వర్గంలోని పలు

ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసిన ట్లు ఆయన తెలిపారు.

ప్రెస్‌క్లబ్‌కు టీవీ కుర్చీల అందజేత

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఎల్ఈడి టీవీ, కుర్చీలు ఫ్యానును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, తిప్పన్న, శివరాజ్, నరసింహ నాయుడు, వై.సంతోష్, హనుమంతు, అశోక్, నందకు మార్, చామకూర నగేష్, ఐజేయు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, టియు డబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఫెడ రేషన్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : నర్వ మండలం పాతర్ చేడ్ గ్రామంలోని అంగన్ వాడీ -3 కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం రెండు ఇరుకైన గదులలో కొనసాగుతుండటంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. వీలైనంత తొందరగా విశాల మైన గదులు ఉన్న చోటికి కేంద్రాన్ని మార్చాలని ఎంపిడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. అనంతరం మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల గురించి ఆరా తీశారు.

వేతనాల కోసం భగీరథ కార్మికుల నిరసన

న్యాల్‌కల్, ఏప్రిల్ 03 (జనం సాక్షి) : 8 నెలలుగా గౌరవ వేతనాలు అందక పోవడంతో మండలంలోని మిషన్ భగీరథ కార్మికుల నిరసన మూడవ రోజు గురువారం యధావిధిగా కొనసాగించారు. విధులను బహిష్కరించడంతో భగీరథ నీటి సరఫరా నిలిచి పోయింది. కార్మికులు మండలంలోని రాఘవపూర్ మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద ధర్నా చేపట్టారు. 25 గురు కార్మికులు విధులను బహిష్కరించడంతో న్యాల్ కల్, ఝరాసంఘం మండలాల్లోని 75 గ్రామాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. మూడు రోజులుగా సరఫరా నిలిచి పోవడంతో గ్రామాల్లో ఎద్దడి నెలకొంది. సంబంధిత అధికారులు భగీరథ కాంట్రాక్ట్ తో చర్చించి వెంటనే గౌరవ వేతనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన విరమించే ప్రసక్తే లేదని కార్మికులు స్పష్టం చేశారు. ఆందోళన చేపట్టిన వారిలో రాములు, గోపాల్ రెడ్డి, బిచ్చప్ప, రాకేష్, నర్సింలు, కృష్ణ, సురేష్, శ్రీపాల్ రెడ్డి, రాజు, తదితరులు ఉన్నారు.

వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం

వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఏప్రిల్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని కోరారు.

ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

టేక్మాల్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : సమాజంలో ఆడ పిల్లలపై జరుగుచున్న ఆగడాల నుండి రక్షణ కల్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని చైల్డ్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ నాగమణి, కవిత అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం టేక్మాల్‌లో ఉపాధిహామీ ఫిష్ పండ్ పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉపాధి కూలీలకు ఆడపిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించారు.

ఆడ పిల్లలను తప్పకుండ చదివించాలని, బాల్యవివాహాలు జరగకుండా ఆపాలని ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో నిలబడి అందరికి ఆదర్శంగా ఉండే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. మద్యం త్రాగే అలవాట్లను దరిచేరకుండా నేటి యువతను కాపాడాలన్నారు, చెడు దారిలో పోతూ కొందరు యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సక్రమమైన దారిలో నడిచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పౌలు, ఏఫ్ ఏ రాములు, కూలీలు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ

- గీతం అంతర్జాతీయ గ్రీన్ ఏఐ-2025 సదస్సులో పిలుపునిచ్చిన వక్తలు

పటాన్‌చెరు, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : సామాజిక శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమని విద్యావేత్తలు, నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రీన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్' ((గ్రీన్ ఏఐ-2025) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాదులోని మహీంద్రా విశ్వవిద్యాలయ ఎమెరిటస్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ఒడిశాలోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి వంటి విద్యావేత్తలు ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు. సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ అరుణ్ 'ఇంటర్ ప్రెటబుల్ క్లస్టరింగ్'పై లోతైన అవగాహన కల్పించేలా కీలకోపన్యాసం చేశారు. గ్రీన్ ఏఐ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇటువంటి ట్రెడింగ్ రంగంపై గీతం అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. స్థిరమైన కృత్రిమ మేధస్సు యొక్క ఔచిత్యాన్ని వివరిస్తూ, ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో అన్వేషించమని పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. ఈ సదస్సు ఏఐ, అధిక-పనితీరు గల కంప్యూటింగ్ లో కొత్త పరిశోధనా మార్గాలు, వినూత్న అంశాలతో స్ఫూర్తిస్తుందని ప్రొఫెసర్ అరుణ్ ఆశాభావం వ్యక్తపరిచారు. దక్షిణ కొరియాలోని యోన్సే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంగ్-బే చో వర్చువల్ గా 'డీప్ లెర్నింగ్ పై ఇటీవలి వినూత్న రచనలు: సాఫ్ట్ కంప్యూటింగ్ ల్యాబ్ యొక్క దృక్పథాల'పై కీలకోపన్యాసం చేశారు. స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఏఐ యొక్క అపారమైన సామర్థ్యాన్ని, నైతిక ఏఐ విస్తరణ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏఐని ఉపయోగించుకోడంలో భారతదేశం, కొరియా మధ్య సహకారం ఎందుకు ఉండకూడదని ప్రొఫెసర్ సంగ్-బే ప్రశ్నించారు. ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి 'మెషిన్ లెర్నింగ్ లో పరేటో ఫ్రంట్‌ను వెలికితీయడం'పై ఉపన్యసిస్తూ, ఏఐ-ఆధారిత పరిష్కారాలలో ఆప్టిమైజేషన్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య

అధ్యక్షత వహించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా అతిథులను స్వాగతించి, సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా 262 పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో సమర్పించారని, వాటిలో 40 పత్రాలు స్ప్రింగర్ ప్రచురణకు ఎంపికైనట్టు సదస్సు నిర్వాహకుడు డాక్టర్ శరత్ చంద్ర నాయక్ వెల్లడించారు. మరో రెండు పోస్టర్లను కూడా ఎంపిక చేశామన్నారు.

కీలక మైలురాయి సాధించిన ఎన్ఎండీసీ స్టీల్

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2 మిలియన్ టోన్‌లకు పైగా హాట్ మెటల్‌ను ఉత్పత్తి
- ఒక సంవత్సరపు విజయాలతో ముగింపు

నాగర్నార్, 3 ఏప్రిల్ (జనంసాక్షి)

నగర్నార్‌లోని ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ దాని స్థిరీకరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది, 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రెండు మిలియన్ టన్నులకు పైగా హాట్ మెటల్‌ను ఉత్పత్తి చేసింది, మార్చి 31, 2025తో ముగియగా, గతంతో పోల్చితే ఈ మెటల్ ఉత్పత్తి 10% పెరిగింది. ఆర్థిక సంవత్సరం (2023-24), ప్లాంట్ తన మొదటి ఏడున్నర నెలల ఆపరేషన్‌లో 966,468 టన్నులను ఉత్పత్తి చేసినప్పుడు రెండవ సంవత్సరంలో దాని రేటింగ్ సామర్థ్యంలో 60% సాధించిన ప్లాంట్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3.3 మిలియన్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తికి సంవత్సరానికి 3.3 మిలియన్ టన్నుల (ఏంటిపిఏ) రేటెడ్ సామర్థ్యాన్ని చేరుకోవడానికి బాగానే ఉంది. 15 ఆగస్టు 2023న ప్రారంభించబడిన, ఎన్ఎస్ఎల్ యొక్క స్టీల్ ప్లాంట్ దాని రేటింగ్ సామర్థ్యం వైపు స్థిరంగా పురోగమిస్తోంది, ఇది బలమైన వృద్ధి పథాన్ని ప్రదర్శిస్తుంది. కార్యాచరణ శ్రేష్ఠతకు కంపెనీ నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఎన్ఎస్ఎల్ తన మార్కెట్ ఉనికిని ఏకీకృతం చేయడంలో కూడా గణనీయమైన పురోగతిని సాధించింది. ప్లాంట్ గేట్ల వద్ద రవాణాదారుల నిరసనల కారణం గా రెండు వారాల ఉత్పత్తి మరియు డిస్పాచ్ అంతరాయంతో పాటు గత ఆర్థిక సంవత్సరంలో చాలా వరకు సవాలుగా ఉన్న మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌ను నావిగేట్ చేసినప్పటికీ, గత కాలంలో 1.45 మిలియన్ టన్నుల హాట్ రోల్డ్ (హెచ్ఆర్) కాయిల్స్ మరియు షీట్‌లను విక్రయించడంలో ఎన్ఎస్ఎల్ అద్భుతమైన ఫీట్‌ను సాధించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోల్చితే అమ్మకాల పరిమాణంలో 300% గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది, ఇది ఎన్ఎస్ఎల్ విస్తరిస్తున్న కస్టమర్ బేస్ మరియు మార్కెట్ స్థితిని పటిష్టం చేస్తోంది.

మార్చి 2025లో రికార్డు స్థాయిలో 2,29,874 టన్నుల హాట్ రోల్డ్ కాయిల్స్ (హెచ్ఆర్ సీ)ని పంపడం ద్వారా ఎన్ఎస్ఎల్ మరో రికార్డును నెలకొల్పింది. ఇది 4 లిబరలైజ్డ్ స్పెషల్ ఫ్రైట్ ట్రైన్ ఆపరేటర్ రేక్స్ (ఎల్ఎస్ఎఫ్టీఓ రేక్స్) యొక్క వ్యూహాత్మక నిశ్చితార్థం, ఇది మార్చి 2025లో దాదాపు 40,000 టన్నుల హెచ్ఆర్ కాయిల్స్‌ను పంపింది, ఇది డిస్పాచ్ సామర్థ్యంలో గణనీయమైన పెరుగుదలకు దోహదపడింది. ఫిబ్రవరి 2025లో సాధించిన మునుపటి నెలవారీ అత్యుత్తమ 1,41,207 టన్నుల నుండి మార్చి మైలురాయి 63% పెరుగుదలను సూచిస్తుంది. మరిన్ని ఎల్ఎస్ఎఫ్టీఓ రేక్‌లను జోడించే ప్రణాళికలతో, ఎన్ఎస్ఎల్ హెచ్ఆర్ కాయిల్ డిస్పాచ్ సామర్థ్యాలను మరింత పెంచడానికి సిద్ధంగా ఉంది, మెరుగైన సామర్థ్యానికి మార్గం సుగమం చేస్తుంది మరియు తద్వారా కస్టమర్ సంతృప్తిని పెంచుతుంది. కష్టతరమైన మార్కెట్‌లో జట్టు ప్రదర్శనతో ఉల్లాసంగా ఉన్న శ్రీ అమితవ ముఖర్జీ, సిఎండి, ఎన్ఎండీసీ, ఎన్ఎస్ఎల్, ఎన్ఎస్ఎల్ పై తన విశ్వాసాన్ని ధృవీకరిస్తూ, "మా స్టీల్ టీమ్ రోజురోజుకూ బలాన్ని పొందుతోంది. మైలురాళ్లను దాటుతోంది. వారి అంకితభావంతో మరియు ఉత్సాహంతో మేము త్వరలో ఈబిటీఏ సామర్థ్యానికి చేరుకుంటామని నేను విశ్వసిస్తున్నాను."

ఇది ఎన్ఎస్ఎల్ కి చెప్పుకోదగ్గ విజయాల సంవత్సరం. దేశీయ మార్కెట్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి 4 ఐఎస్ఓ లైసెన్స్‌లు, 7 బిఐఎస్ సర్టిఫికేషన్‌లను పొందడంతో సంతృప్తి చెందకుండా, ఈ ఆర్థిక సంవత్సర ఎన్ఎస్ఎల్ ప్రతిష్టాత్మకమైన "కన్‌ఫార్మెట్ యూరోపియన్" (సీఈ) సర్టిఫికేట్‌ను పొందడం ద్వారా దాని ఉత్పత్తుల కోసం యూరోపియన్ మార్కెట్‌ను తెరిచింది. ఎన్ఎండీసీ, ఎన్ఎస్ఎల్ డైరెక్టర్, ప్రొడక్షన్ డైరెక్టర్ జోయ్‌దీప్ దాస్‌గుప్తా మాట్లాడుతూ, "బృందం ఎన్ఎస్ఎల్ అనేక సవాళ్లను విజయవంతంగా అధిగమించి మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగింది. వ్యవస్థలను మెరుగుపరచడానికి, వేగాన్ని కొనసాగించడానికి ఉద్దేశించిన వ్యూహాత్మక ఎత్తుగడలు ఫలితాలను ఇచ్చాయి. ఇది ఎన్ఎస్ఎల్ కి మంచి శుభసూచకమని, ఎన్ఎస్ఎల్ ద్వారా మరిన్ని విజయాలు సాధించేందుకు ఒక సూచన" అని అన్నారు. ఎంఎన్వీఎస్ ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎన్ఎస్ఎల్ స్టీల్ ప్లాంట్ అధిపతి, నాగర్నార్ తన బృందం విజయాలను ప్రశంసించారుబీ "మా వివేకం గల కస్టమర్‌ల కోసం అత్యుత్తమ నాణ్యత గల హాట్ రోల్డ్ స్టీల్‌ను ఉత్పత్తి చేయడానికి కట్టుబడి ఉన్నాము. మా స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవాలని మరియు ఆత్మనిర్భర్ భారత్ జాతీయ లక్ష్యానికి దోహదపడాలనే మా సంకల్పంలో మేము దృఢంగా ఉన్నాము" అని ఆయన నొక్కి చెప్పారు.

సోనియా, ఖర్గేను కలిసిన కొండా సురేఖ

న్యూఢిల్లీ (జనంసాక్షి)

తెలంగాణ ప్రదాత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను మంత్రి కొండా సురేఖ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. సురేఖను చూడగానే "ఎలా ఉన్నారు.." అంటూ సోనియాగాంధీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీతో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు, సమకాలీన అంశాలపై మంత్రి సురేఖ చర్చించారు.

అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :

జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ఇటీవల ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు అందుకున్న కలెక్టర్ ను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా టీఎన్జీవోస్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. అధికారులు, జిల్లా ప్రజల కృషితో అవార్డు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, జిల్లా కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, నాయకులు తిరుమల్ రెడ్డి, గోపి, చంద్ర శేఖర్ , తాలూకా కార్యదర్శి కె.అరుణ్, నవీన్, తేజ , సోహైలు,శ్రీనివాస్ , రాజు, నరేందర్ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

హాట్‌స్పాట్లపై వాటర్ బోర్డ్ దృష్టి

హైదరాబాద్ (జనంసాక్షి)

నగరంలో కురిసిన భారీ వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్‌టీ బృందా లు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.

మ్యాన్‌హోళ్ల మూతలు తెరవొద్దని ప్రజలకు వినతి
రంగంలోకి ఈఆర్‌టీ బృందాలు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి

వరంగల్ (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహాక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపర చుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.

పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే!

మొబైల్ పాన్‌షాప్ నిర్వహిస్తున్న దివ్యాంగుడు

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :

నిర్మల్ పట్టణం లోని గాజులపేటలో నివాసం ఉంటున్న లక్ష్మినారాయణ కుమారుడు జీ వెంకటేష్ పుట్టుకతోనే వికలాంగుడు రెండు కాల్లు పనిచేయవు అయినా ధైర్యం తో తన అంగవైకల్యం తన జీవన మనుగడకు అడ్డుకాకూడదు అనే ఉద్దేశంతో స్కూటీ పై మొబైల్ పాన్ షాప్ నడిపిస్తూ ఉపాధి పొందుతున్నాడు. నిర్మల్ నడి బొడ్డున పాత కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఈ మొబైల్ పాన్ షాప్ నడిపిస్తూ యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రభుత్వం మాలాంటి వికలాంగుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి స్వయం ఉపాధి కలిపించాలని వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

మనిషి ప్రాణవాయువు ప్రకృతిపై యుద్ధమేలా ?

డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,
స్కైఫౌండేషన్.
9393613555

భారతదేశం అనేక జీవరాశులకు ప్రకృతి సంపదకు నిలయం, ప్రపంచంలో ఎక్కడా లభించని విభిన్నమైన ఔషధ మొక్కలు, జీవరాసులు భారతదేశంలో మాత్రమే లభిస్తాయి. ఆయుర్వేదానికి మరో రూపమే భారతదేశభువని, కానీ మనిషిలో పెరుగుతున్నా అత్యాశకు ప్రకృతి బలవుతుంది. రోజు రోజుకు క్లిష్టంగా మారుతున్న వాతారణం, ప్రజల అవసరాలకు భూమి ఎంత అవసరమో, ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా భూమి, భూమితోపాటు ప్రకృతి అంతే అవసరం, ప్రజలు భవిష్యత్తు తరాలకు కావలసిన వనరులను సంరక్షించాలి అనే ఆలోచనలు మానేసి స్వలాభంకోసమే ఎక్కడికక్కడ చెట్లను నరుకుతున్నారు. ఒక్క మనిషి జీవితకాలం వందేళ్లు అనేది ఒక్కపట్టి మాట, నేడు మనిషి చేస్తున్న ప్రకృతి విధ్వంసానికి మనిషి జీవనకాలం అరవైకి పడిపోయింది. ఈ ప్రకృతి విలయం ఇలానే కొనసాగిస్తే జీవించే ప్రతిఒక్కరు బ్రతకాలి అంటే ఆక్సిజన్ సిలిండర్లను మోసుకుంటూ తిరగాల్సి వస్తుంది. పెంచాల్సిన అడవులను తగ్గించేస్తునారు. తగ్గించాల్సిన కాలుష్యాన్ని పెంచేస్తూ మనిషి తన ఉనికిని తను కోల్పోయే స్థితిలోకి వస్తున్నాడు. అరుదైన వృక్షజాతులను, వన్యప్రాణులకు సైతం కోల్పోతున్నారు. మొక్క మహావృక్షంగా మారడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. మహా వృక్షాలుగా మారి వందల సంవత్సరాలు బ్రతికి, మనుషులకు కావలసిన ప్రాణ వాయువును అందిస్తు న్నాయి. అలాంటి మహావృక్షా లను క్షణాలలో నెలకొరిగిస్తు న్నారు. చెట్లనుంచి వచ్చే ఆక్సిజన్ గాలిలో తేమను సమతుల్యం చేస్తూ ఎండ, వర్షాలను నుంచి కాపాడుతూ వస్తున్నాయి. కానీ చెట్ల శాతం తగ్గడం వలన గాలిలో తేమ శాతం పడిపోయి ఎండలు విపరీతంగా వస్తున్నాయి. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే ఎండాకాలమే కాదు ప్రతి కాలంలో ఎండాకాలమే అవుతుంది. చెట్లకు కొట్టేయడం, కొండలను తవ్వేయడం, నదులలో ఉండే ఉసుకను విచ్చలవిడిగా తీసేయడంవలన అంతర్గతంగా భూమిలో ఉండే పొరలలో అనేక మార్పులు సంభవించి భూకంపాలు ఉద్భవిస్తున్నాయి, సునామిలాంటి ఉపద్రవాలు దేశాలను, నగరాలను ముంచేస్తున్నాయి. భూమిలో ఉండే లావా బయటకు వచ్చి వందలాది ఎకరాల భూమిని ఎడారిగా మార్చేస్తుంది. సకాలంలో వర్షాలు పడకుండా, అకాలవర్షాలు పడుతున్నాయి, అకాలవర్షాల వలన చేతికి వచ్చే పంట నాశనమవుతుంది. ఆహారం కొరత కూడా ఏర్పడే అవకాశం ఉంటుంది. మనిషి బ్రతకడానికి కావలసిన ఆహారం, పీల్చే గాలి మీద అనేక ప్రభావాలు పడుతూ, లభించే ఆహారంలో నాణ్యత లేకుండా పోయింది, పీల్చే గాలి సైతం కలుషితంగా మారింది. దేశానికి పెట్టుబడుల రూపంలో వస్తున్న కంపెనీలను క్షణంగా పరిశీలన చేసిన తర్వాతనే అనుమతులు మంజూరు చేయాలి. భారతదేశానికి, ప్రజలకు నష్టం కలిగించే అంశాలు ఎలాంటివి ఉన్నా ప్రభుత్వాలు అనుమతులను ఇవ్వకుండా నిరోధించాలి. ఆ వ్యాపారసంస్థలు వస్తువులను కూడా నిషేధించాలి. ప్రతి ఒక్కరు బాధ్యతతో ఆలోచించి, బాధ్యతగా ప్రవర్తించినప్పుడే ప్రకృతిని కాపాడటానికి అవకాశం ఉంటుంది. ప్రతి ప్రభుత్వపాఠశాలలో ప్రతి విద్యార్థితో ప్రతి సంవత్సరం మొక్కలను నాటించేలా చేసి, సంరక్షించే బాధ్యతను వాళ్లలో పెంపొందిస్తే ప్రతి పౌరుడు బాధ్యతతో మెలుగుతాడు. బాధ్యతను విస్మరిస్తే వినాశనమే.

బోర్ల కింద ఉద్యాన పంటలు సాగు చేయాలి

మహబూబాబాద్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న

మరిపెడ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :

బోర్ల కిందద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. గురువారం మరిపెడ మండలం లోని చౌలా తండా , తల్లూకల్ తదితర గ్రామాలలో సాగులో వున్న ఆయిల్ పామ్,మామిడి, జామ, నిమ్మ, పనస, సపోట, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగు ను పరిశీలించి పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారి రైతులతో మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, పూలు తదితర పంటలు సాగు చేయాలని అన్నారు. అట్టి వివరాలను తెలిపే కరపత్రంను విడుదల చేశారు. వరి నుండి మార్కెట్ డిమాండ్ పంటలు వేయాలని ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర 21000 గా ఉందన్నారు.వేసవి లో షేడ్ నెట్ల ల లో కూరగాయల సాగు, పూల సాగు వలన ఆదాయం పొందవచ్చని, సేంద్రియ పద్ధతులు పాటించాలని అన్నారు. మామిడి, జామ లో ఫ్రూట్ బాగింగ్, ఆయిల్ పామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణ, వేసవి లో పంట ల సాగు లో పలు మెళకువలను పాటించాలని అన్నారు. ఈ సందర్శన లో రైతులు నరహరి, నగేష్, బాలజీ, ఆయిల్ ఫెడ్ అధికారి అఖిల్, బిందు సేద్య అధికారి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 3, (జనంసాక్షి)

ప్రజావాణి కార్యక్రమం లో అందిన దరఖాస్తుల పరిష్కా రంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నా రు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంతో పాటు రాష్ట్రస్థాయిలో జిల్లాకు సంబంధించి వస్తున్న దరఖాస్తులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారంకోసం మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాల్లో అందుతున్న దరఖాస్తులలో పొందుపరిచిన విషయాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి)

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి మండలం బుదాకలాన్, బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియా రోడ్ నెంబర్ 3 లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారికి సన్నబియ్యం చేరాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకు వస్తున్నాం అని వివరించారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. తాను త్వరలోనే నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అర్హులందరికీ సన్న బియ్యం అందిస్తామన్నారు. ప్రభుత్వానికి సన్నాలు అందించిన రైతులకు రూ 500 బోనస్ అందించామన్నారు. సన్న వడ్లు మిల్లింగ్ చేసి ఈ పథకాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో సరిపడ సన్న బియ్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ సభ్యులు చిలుముల శంకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, స్థానిక మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి పున్నం చందు, మాజీ కౌన్సిలర్ గెల్లి రాయలింగు, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, స్థానిక డీలర్ ఏ ఓదెలు, పలువురు మాజీ కౌన్సిలర్లు, డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చివరిగింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు

● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా మంత్రివర్యులు కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించామని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో 25 లక్షల 65 వేల రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రైతు బంధు నిధులను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, గత వానాకాలం పంటకు దాదాపు 1700 కోట్ల రూపాయలు బోనస్ అందించామని అన్నారు. యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు వరి పంటపై నియంత్రణ పెట్టాయని, ప్రజా ప్రభుత్వంలో మన రైతులు పండించిన ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

రైతు భరోసా పెండింగ్ నిధులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య రాకుండా రైతుల పొలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. గత వానాకాలం పంట సమయంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వానాకాలం, యాసంగి ధాన్యం మన రాష్ట్రంలో పండుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నల దగ్గర నుంచి పంట కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అనవసర ఆందోళనకు గురి కావద్దని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి వానాకాలం సీజన్ లో నాయకన్ గూడెంలోని 250 రైతుల నుంచి 12 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యాన్ని మద్దతు ధరపై కోనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. మన జిల్లాలో పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లుల ద్వారా బియ్యం చేసి ప్రజలకు ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నామని, సంవత్సరానికి సరిపడా సన్న రకం బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మన జిల్లా రైతన్నల కృషి ఫలితంగా ఇతర జిల్లాలకు కూడా సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. యాసంగి పంట ఎండిపోకుండా మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షించారని, చివరి భూములకు నీరు అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. గత యాసంగి కంటే అధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందని అన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు అనవసర వదంతులు నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సిడిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మంత్రి క్యాంప్ కార్యాలయ బాధ్యులు భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, పోలీస్ అధికారులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజ్ యుద్దీన్, బజ్జూరి వెంకటరెడ్డి, కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, జూకురి గోపాలరావు, కంచర్ల జీవన్ రెడ్డి,మారోజు భీష్మచారి కంచర్ల పవన్ కుమార్ రెడ్డి, ఎడవల్లి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలు సంపన్నులతో సమానం

ఉప్పునుంతల, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : పేదలు కూడా సంపన్నులతో సమానం అని మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ ప్రణాళిక సంఘం సభ్యులు కొండారెడ్డిపల్లి గ్రామ వాసి కెవిఎన్ రెడ్డి స్థానిక తాసిల్దార్ ప్రమీల అజరై ప్రారంభించారు అనంతరం కెవిన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సన్నబియ్యము కార్యక్రమము అమలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు పౌరసరపాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నల్లమల్ల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల పక్షాన నిలబడ్డ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం

చేసిందని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరు మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కొత్త జంగి రెడ్డి పెద్దిరెడ్డి భూష రెడ్డి కొత్త అచ్యుతా రెడ్డి ,ధర్మారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేడముని భాస్కర్, యూత్ కాంగ్రెస్ తాలుక ఇంచార్జ్ అంతటి శేఖర్ గౌడ్, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేకల రామచంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సూరంనారాయణ రెడ్డి ,ఆలూరి శీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి నాయకులు పాతుకుల రామచంద్రయ్య, రతన్ సింగ్ ,మాజీ ఎంపిటిసి డొంక మల్లమ్మ వెంకటయ్య సూరం వెంకట రెడ్డి , మర్యాద వెంకటరెడ్డి, చీమరల మల్లారెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, ఎండపల్లి సుధాకర్ రెడ్డి, సామ సాలయ్య, శెవ శ్రీను, బొలే వెంకటయ్య, బర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అటానమస్ డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్

● సెమినార్ బ్రోచర్ విడుదల

బిజినపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల (ఎ)లో ఈనెల 22న ఒక్క రోజు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు తెలిపారు. సెమినార్ కు సంబంధించిన బ్రోచర్ ను కళాశాలలో తమ అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సెమినార్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిధులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ శాస్త్రీయ విభాగంలో లెక్కింపునకు సంబంధించిన గణిత, భౌతిక, రసాయన మరియు విజ్ఞాన శాస్త్రాల అంతర్లీన ఛేదనములకు సంబంధించినదని తెలిపారు. ఈ విభాగాల్లో పరిజ్ఞానం కలిగిన ఏ

అధ్యాపకులు అయినా ఈ నెల 14 వరకు తమ యొక్క అబ్ స్ట్రాక్‌లను svgascasemi-nar@gmail.com ఈ మేయిల్‌కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. పూర్తి వివరాలకు 9866266010 కు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్గాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధాకుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, ప్రకాష్ బాబు, యాదగిరి, రమేష్, మనోజ్ కుమార్, ప్రవళిత, రమ్య, అధ్యాపకేతర బృందం సీనియర్ అసిస్టెంట్ కవిత, అక్బర్, బాలస్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయండి

● జిల్లాలో అభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి

● పార్లమెంటులో చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : గత ప్రభుత్వ ఒప్పందాల మేరకు రూ. 279 కోట్లు రాష్ట్ర వాటా చెల్లించలేదని ,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ లో యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు పెండింగ్ విషయమై ప్రస్తావించారు. సభలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, సందర్భంగా రైల్వే మంత్రిని కోరారు. హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్టు పనులు ఎప్పటి లోపు పూర్తి అవుతాయని ప్రశ్నించారు. ప్రాజెక్టుతో ఘట్కేసర్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా వాసులకు ఉద్యోగాలు ,ఉపాధి,ప్రాంతం అభివృద్ధి చెందుతుంది

ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాజెక్టు నిర్మాణం కోసం పూర్తి నిధులను మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ కోరారు. ఈ ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో వెల్లడించాలి అన్నారు. కేంద్రం బడ్జెట్ లో ప్రాజెక్టు కోసం కేటాయించిన నిధుల వివరాలతో పాటు, పూర్తి చేయడానికి కావలసిన నిధులు ఎన్నో తెలపాలి అని అన్నారు.

వనపర్తి జిల్లాలో గంజాయి, కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్ విడుదల

వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : వనపర్తి జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరఫున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని,,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఆదేశాల మేరకు గురువారం రోజు వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన గంజాయి,కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ, మాట్లాడుతూ యువత ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడినట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడును. మత్తుమందుల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ, బుచ్చయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జగన్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు,తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టకు రావులకు ఆహ్వానం

రేవల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా తెలంగాణ భవన్ లో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల మాజీ జెడ్పిటిసి బోర్ల భీమయ్య, చెన్నారం మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు ఆశన్న, రాజు

యాదవ్, మహేష్ యాదవ్, ప్రవీణ్, విజయ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడికి చేయూతనిద్దాం

జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : చేయి చేయి కలుపుదాం సర్కారు బడికి చేయూత నిద్దామని మండల పరిధిలోని గంగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 – 94 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి దాదాపు లక్ష న్నర రూపాయలతో పాఠశాల వేదికను నిర్మించడానికి గురువారం భూమి పూజ చేశారు. తాము చదివిన పాఠశాల అభివృద్ధికి తామెప్పుడు ముందుంటామని, పాఠశాలకు కావలసిన సౌకర్యాలు సమకూరుస్తామని, బడి రుణం తీర్చుకుంటామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతప్ప మాట్లాడుతూ పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులు బడిని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తమ శక్తి మేరకు సహాయం చేసి ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని వారిని

అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మల్లికార్జున్, యాదవ్, సుభాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, ఖదీర్, భీమ స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం చారిత్రాత్మకమైన నిర్ణయం

● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : ప్రజా ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ ఓచారిత్రా త్మకమైన నిర్ణయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు రాజీవ్ కాలనీ, 17వ వార్డు పాత తాండూరులో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను మెరుగుపరచాలి

● జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను సమర్థంగా మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం గద్వాల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పురుషుల,మహిళల వార్డులు, ఐసీయూ,పిల్లల విభాగం, రేడియాలజీ ల్యాబ్,అత్యవసర చికిత్స విభాగం, ఫిజియోథెరపీ కేంద్రం, ఆసుపత్రి పరిసరాలు తదితర విభాగాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యు.డి.ఐ.డి సదరం క్యాంప్ కోసం స్థలాన్ని పరిశీలించి, నిర్మాణ ఖర్చు,అంచనా వ్యయం, అవసరమైన పరికరాల వివరాలు తెలుసుకున్నారు. లేఅవుట్ మ్యాప్, అప్లికేషన్ వివరాలను సమీక్షించి,21 వైకల్యాల ప్రామాణిక పరికరాల జాబిత, సివిల్ మౌలిక సదుపాయాల వివరాలతో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రేడియాలజీ ల్యాబ్‌లోని సీటీ స్కాన్,ఎక్స్-రే, మ్యామోగ్రఫీ,ఈసీజీ,2డి ఎకో,ఫిజియోథెరపీ తదితర విభాగాలను పరిశీలించి,మెషీన్ల పని తీరు,అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సీటీ స్కాన్ యంత్రాన్ని తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన సాంకేతిక,మౌలిక వనరులు సమకూర్చాలని,నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ద్వారా మ్యామోగ్రఫీ వంటి సేవలపై అవగాహన

కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డాక్టర్ల హాజరు ఖచ్చితంగా సమయానికి ఉండాలని,ప్రతి నెలా డాక్టర్ల హాజరు వివరాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. క్యాసువాలిటీ వార్డులోని అవుట్ పేషెంట్,రిఫరల్ రిజిస్టర్లు పరిశీలించి, రోగులకు ఆసుపత్రిలోనే అన్ని సేవలు అందేలా,ఇతరత్రా ప్రాంతాలకు రిఫరల్స్ తగ్గించేలా చూడాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో రోగులు,తమ కుటుంబ సభ్యులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేసి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డి.యం.హెచ్.ఓ సిద్దప్ప ,హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిర, టీ.ఎస్.యం.ఐ.డి.సి ఈ.ఈ జైపాల్ రెడ్డి,ఏడీఏ రమేశ్ బాబు,వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా ఆందోల్

● మెడికల్, నర్సింగ్ కళాశాలల హాస్టల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

● వట్పల్లి, కంకోల్ పీహెచ్‌సిల నిర్మాణ పనులపై

● వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : మెడికల్ హబ్‌గా ఆందోల్ రూపుదిద్దుకుంటుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో డిఎంహెచ్ఓ , టీజీఎంసీడీసీ, ఇంజనీరింగ్ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు , నిర్మాణం పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంగారెడ్డి మెడికల్ కళాశాల, ఆందోల్ నర్సింగ్ కళాశాల లోని హాస్టల్స్ నిర్మాణ పనులు వెంటనే పూర్తీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య , ఇంజనీరింగ్ శాఖ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్మాణం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ భవనాల నిర్మాణ

పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందోల్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణంతో పాటు విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆందోల్ ను మెడికల్ హబ్ గా రూపొందించడంలో భాగంగా వట్పల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని , వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టారిఫ్‌ల ఎఫెక్ట్..

నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

జనంసాక్షి:దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే గురువారం నష్టాల్లో కదలాడుతున్నాయి. గురువారం ఉదయం 9:36 సమయానికి నిఫ్టీ 54 పాయింట్లు తగ్గి 23,277కు చేరింది. సెన్సెక్స్ 253 పాయింట్లు దిగజారి 76,356 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 103.05 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 73.26 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.06 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.67 శాతం లాభపడింది. నాస్‌డాక్ 0.87 శాతం ఎగబాకింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల బాంబు పేల్చారు. అనుకున్నట్లుగా విదేశీ ఉత్పత్తులపై భారీగా సుంకాలు వడ్డించారు. భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. వియత్నాం ఉత్పత్తులపై 46 శాతం, చైనాపై 34 శాతం, యూరో పియన్ యూనియన్(ఈయూ)పై 20 శాతం, స్విట్జర్లాండ్‌పై 31, తైవాన్‌పై 32, జపాన్‌పై 24, యూకేపై 10 శాతం సుంకాలను ఖరారు చేశారు. అన్ని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్‌పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఏప్రిల్ 2వ తేదీని 'విముక్తి దినం'గా ట్రంప్ ప్రకటించారు. ఇది లాఉండగా, మార్చిలో పుంజుకున్న తయారీ రంగ గ ణాంకాలు సానుకూల సెంటిమెంటుకు దోహదప డినట్లు నిపుణులు తెలియజేస్తున్నారు.నిఫ్టీ కూడా 82.25 పాయింట్ల నష్టంతో 23,250.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 22 పైసలు బలపడి 85.30గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీ లో టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 4.25	₹ 4.27

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

₹ 85,600 (22 క్యారెట్లు)	₹ 93,380 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 1,12,000

ఓలా, ఉబర్, ర్యాపిడోలకు చుక్కెదురు

నిషేధించిన కర్ణాటక హైకోర్టు

ఆరువారాల్లో సేవలు నిలిపివేయాలని ఆదేశం

జనంసాక్షి:ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి యాప్ ఆధారిత బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. రాబోయే ఆరు వారాల్లో రైడ్ హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌లు తమ కార్యకలాపాలను నిలిపివేయాలని వెల్లడించింది. అయితే బైక్ ట్యాక్సీ సేవలను 1988 మోటార్ వెహికల్స్ యాక్ట్ కిందకు చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మూడు నెలల సమయం ఇచ్చింది.రైడ్-హెయిలింగ్ సేవల ఆపరేటర్లు.. ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించకపోవడం మాత్రమే కాకుండా, మోటార్ వాహన చట్టాలను కూడా ఉల్లంఘించారు. కొందరు బైక్ ట్యాక్సీ డ్రైవర్లు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడంపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని కోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.మోటార్ వాహన చట్టం 1988లోని సెక్షన్ 93ని అనుసరించి.. కొత్త నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసేవరకూ, ఈ నిషేధం అమలులో ఉంటుంది. అప్పటి వరకు ఓలా, ఉబర్, ర్యాపిడో బైక్ సర్వీసులు రోడ్డుపై తిరగడానికి అనుమతి లేదు. వైట్ నెంబర్ ప్లేట్ కలిగిన టూ వీలర్స్ కమర్షియల్ వినియోగానికి అనుమతి లేదు. కాబట్టి బైక్ ట్యాక్సీలు చట్ట విరుద్ధం. అయితే దీనికి సరైన చట్టబద్ధత అవసరమని కోర్టు స్పష్టం చేసింది.ద్విచక్ర వాహనాలను రవాణా వాహనాలుగా గుర్తించడానికి కావాల్సిన అనుమతులను ఇచ్చేలా తాము రవాణా శాఖను ఆదేశించలేము. దీనికి సరైన చట్టం అవసరం అని జస్టిస్ బీఎం శ్యామ్ ప్రసాద్ వెల్లడించారు. ఇక ఓలా, ఉబర్, ర్యాపిడో సేవలు నిలిపివేయడంతో.. నగరవాసులు చాలా ఇబ్బందులుపడే అవకాశం ఉంది.

పీపీఎఫ్‌లో మార్పులు.. మరింత సులువు

జనంసాక్షి:చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా ఓ నోటిఫికేషన్ ఇచ్చింది.పీపీఎఫ్‌లో నామినీ మార్పునకు ఇకపై ఛార్జీలుండవని అందులో పేర్కొంది. "పీపీఎఫ్ ఖాతాలకు సంబంధించి నామినీ వివరాలను మార్చుకోవడానికి ఆర్థిక సంస్థలు రుసుము వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ ఛార్జీలను తొలగించేందుకు జీవో తీసుకువచ్చాం. ఇటీవల ఆమోదం పొందిన బ్యాకింగ్ సవరణ బిల్లు ప్రకారం.. నలుగురు నామినీలను చేర్చుకునేందుకు వీలుంది" అని కేంద్రమంత్రి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పోస్టు పెట్టారు.ఇలాంటి పొదుపు పథకాలకు నామినీ వివరాలు సమర్పించడం కీలకం. ఖాతాదారుడు మరణించిన సమయంలో ఖాతాలోని నిధులు నామినీగా పేర్కొన్న వ్యక్తికి బదిలీ చేస్తారు. ఈ వివరాలు సమర్పించేందుకు ఇప్పటివరకు రూ.50 వసూలు చేశారు. ఇకపై అలాంటి ఛార్జీ ఏమీ ఉండదని ప్రకటించిన కేంద్రం.. ఈ మార్పు ఏప్రిల్ 2నే అమల్లోకి వచ్చిందని పేర్కొంది.

తారాస్థాయికి చేరిన గోల్డ్ రేటు

ఇదే ఆల్‌టైమ్ రికార్డ్!

జనంసాక్షి:దేశంలో తొమ్మిదో రోజు బంగారం ధరలు దూసుకెల్తూనే ఉన్నాయి. గురువారం కూడా గోల్డ్ రేటు గరిష్టంగా రూ.540 పెరిగింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి. ఈ కథనంలో ఏ ప్రాంతంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకుందాంహైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 85,600 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 93,380 వద్ద నిలిచాయి. నిన్న స్థిరంగా ఉన్న పసిడి ధర.. ఈ రోజు రూ. 500 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 540 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి. చైన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 500, రూ. 540 పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 85,600 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 93,380 వద్ద ఉంది.దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 85,750 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 93,530 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 500, రూ. 540 ఎక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు కొంత ఎక్కువగానే ఉంది. బంగారం ధరలు పెరిగినప్పటికీ.. వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. ఈ రోజు (ఏప్రిల్ 3) కేజీ సిల్వర్ రేటు రూ. 1,13,900 చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 1,04,900 వద్ద ఉంది.

మారుతి సుజుకి .. ధరలు పైపైకి...

కొత్త ధరలు ప్రకటించిన సంస్థ

జనంసాక్షి:ప్రముఖ వాహన తయారీ సంస్థ 'మారుతి సుజుకి' చెప్పినట్లుగానే తన వాహన ధరలను పెంచింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 8 నుంచి అమలులోకి రానున్నట్లు తెలుస్తోంది.పెరుగుతున్నఇన్‌పుట్ ఖర్చులు, ఇతర మెయింటెనెన్స్ ఖర్చుల కారణంగానే ధరలను పెంచడం జరిగిందని కంపెనీ స్పష్టం చేసింది. మారుతి సుజుకికి తన గ్రాండ్ విటారా అన్ని వేరియంట్ల ధరలను గరిష్టంగా రూ. 62,000 వరకు పెంచింది. ఈకో రూ. 22500, వ్యాగన్‌ఆర్ రూ. 14000, ఎర్టిగా రూ. 12500, ఫ్రాంక్స్ రూ. 2500, డిజైర్ రూ. 3000 పెంపును పొందాయి. ఏప్రిల్ 8 తరువాత ఈ కార్లు కొత్త ధరల వద్ద అందుబాటులో ఉంటాయి.2024-2025 ఆర్థిక సంవత్సరంలో మారుతి సుజుకి ఇండియా మొత్తం అమ్మకాలు 2,234,266 యూనిట్లుగా నమోదయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మొత్తం అమ్మకాల (2,135,323 యూనిట్లు) కంటే 4.63 శాతం ఎక్కువ. ఈ ఏడాది మొత్తం దేశీయ అమ్మకాలు 17,60,767 యూనిట్లు కాగా.. మిగిలినవి ఎగుమతులు.

పుంజుకున్న 'తయారీ' రంగం..

8 నెలల గరిష్టానికి చేరిక

జనంసాక్షి:తయారీ రంగం మార్చిలో బలంగా పుంజుకుంది. ఇది ఈ ఏడాది ఫిబ్రవరిలో 14 నెలల కనిష్ట స్థాయికి పడిపోగా.. తిరిగి మార్చిలో ఎనిమిది నెలల గరిష్టానికి పెరిగింది.ఫిబ్రవరిలో హెచ్‌ఎస్‌బీసీ ఇండియా తయారీ పర్చేజింగ్ మనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 56.3గా ఉంటే, మార్చి నెలలో 58.1కు చేరుకుంది. కొత్త ఆర్డర్లు ఈ స్థాయి రికవరీకి తోడ్పడినట్టు హెచ్‌ఎస్‌బీసీ ఇండియా తెలిపింది.పీఎంఐ సాధారణంగా 50కి పైన నమోదు అయితే తయారీ విస్తరణగాను, ఆలోపు వస్తే క్షీణతగాను పరిగణిస్తుంటారు. 'మార్చిలో అమ్మకాలు 2024 జులై తర్వాత గణనీయంగా నమోదయ్యాయి. సానుకూల డిమాండ్ పరిస్థితులు, కస్టమర్ల ఆసక్తి, విజయవంతమైన మార్కెటింగ్ చర్యలు దోహదపడ్డాయి' అని హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సర్వే తెలిపింది. ముఖ్యంగా 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో కంపెనీలు తయారీని గణనీయంగా పెంచినట్టు పేర్కొంది. చారిత్రక సగటు కంటే తయారీ అధికంగా నమోదైనట్టు వివరించింది.'అంతర్జాతీయ ఆర్డర్లు కాస్తంత నిదానించాయి.

అయినప్పటికీ డిమాండ్ బలంగా ఉంది. కొత్త ఆర్డర్ల సూచీ ఎనిమిది నెలల గరిష్టం అయిన 61.5కు చేరుకుంది' అని హెచ్‌ఎస్‌బీసీ భారత ముఖ్య ఆర్థిక వేత్త ప్రంజల్ భండారీ పేర్కొన్నారు. పెరిగిన డిమాండ్‌ను అందుకునేందుకు కంపెనీలు తమ నిల్వలను వినియోగించుకున్నాయని.. దీంతో ఫినిష్డ్ గూడ్స్ నిల్వలు 2022 జనవరి తర్వాత కనిష్టానికి చేరుకున్నాయని సర్వే నివేదిక వివరించింది.

మనుషుల్లేని దీవులపైనా..10%

సుంకాల మోతే..

జనంసాక్షి:అమెరికా అధ్యక్షుడు 'డొనాల్డ్ ట్రంప్' దాదాపు అన్ని దేశాలపైన సుంకాలు విధించారు. మనుషులున్న దేశాలు లేదా ప్రాంతాలపై సుంకాలు విధిస్తే సరే అనుకోవచ్చు..కానీ మనుషులే లేని దీవులపై కూడా సుంకాలు విధించడం చర్చనీయాంశమైంది.ట్రంప్ సుంకాలు విధించిన ప్రాంతాల జాబితాలో.. ఆస్ట్రేలియా ప్రభుత్వం అధీనంలో ఉన్న హియర్డ్ ఐలాండ్, మెక్‌డొనాల్డ్ దీవులు కూడా ఉన్నాయి. నిజానికి ఈ దీవులు పెంగ్విన్ పక్షులు, సీల్స్, వివిధ పక్షి జాతులకు మాత్రమే నిలయం. ఈ దీవులపై ట్రంప్ సుంకాలను విధించారు.. కానీ ఎందుకు విధించారనే సంగతి చెప్పలేదు.ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు సుమారు 4100 కిమీ దూరంలో ఉన్న ఈ హియర్డ్ ఐలాండ్, మెక్‌డొనాల్డ్ దీవులు 1947 నుంచి ఆస్ట్రేలియా భూభాగంగా ఉన్నాయి. భూమిపై అత్యంత మారుమూల ఉన్న ఈ ప్రాంతాల్లో జనావాసం ఉండదు. ఈ దీవులను సముద్రం ద్వారా మాత్రమే చేరుకోవచ్చు. ఆస్ట్రేలియా నుంచి ప్రత్యేక నౌకలను ఉపయోగించి ప్రయాణం చేయడానికి దాదాపు రెండు వారాలు పడుతుంది.ఎవరూ నివసించని దీవులపై ట్రంప్ ప్రభుత్వం 10 శాతం సుంకం విధించడంతో పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు పెంగ్విన్ పక్షుల నుంచి ట్యాక్స్ వసూలు చేస్తారా? అని ఒకరు కామెంట్ చేస్తే.. అమెరికా ఇప్పుడు చేపలపై కూడా సుంకాలు విధిస్తోందని మరొకరు కామెంట్ చేశారు.ప్రపంచంలోని చాలా దేశాలపై సుంకాలు విధించిన ట్రంప్ భారతదేశం మీద కూడా 26 శాతం సుంకం ప్రకటయించారు. ఇతర దేశాలు తమపై విధిస్తున్న సుంకాలలో తాము సగం మాత్రమే విధిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. భారత్ మామీద 52 శాతం సుంకం విధించింది. మేము ఇండియాపై 26 శాతం సుంకం విధిస్తున్నామని ఆయన అన్నారు. అమెరికా అత్యధిక సుంకం విధించిన దేశాలలో కంబోడియా (49 శాతం) ఉంది.కాగా అమెరికా తాజాగా భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై 26 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ఇరుదేశాల వాణిజ్య సంబంధాలు గణనీయంగా ప్రభావితం చెందుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధించడంపై ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఇదివరకే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. కొత్త టారిఫ్‌లు ప్రధానంగా భారతీయ ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఐటీ సర్వీసులు వంటి కీలక రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఆటోమొబైల్స్: దేశం మొత్తం వాహన ఎగుమతుల్లో గణనీయమైన భాగం అమెరికాకు వెళ్తోంది. దాంతో ప్రస్తుత సుంకాల వల్ల భారతీయ ఆటోమొబైల్ ఎగుమతులు సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. అధిక సుంకాలతో భారతీయ వాహనాలు యూఎస్‌లో ఇతర కంపెనీ ఉత్పత్తులతో పోటీపడే అవకాశం తగ్గుతుంది. దాంతో దేశీ తయారీదారులు ఇతర ప్రాంతాల్లో తమ ఉత్పత్తులు విక్రయించేందుకు మార్గాలను అన్వేషించాల్సి వస్తుంది.ఫార్మాస్యూటికల్స్: జనరిక్ ఔషధాల ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న భారత ఫార్మాస్యూటికల్స్‌కు యూఎస్ సుంకాలు అవరోధంగా నిలుస్తాయి. భారత్ ఫార్మా రంగానికి అమెరికాలో గణనీయ మార్కెట్ ఉంది. అలాంటిది ఈ ప్రతీకార సుంకాలతో భారత ఎగుమతులు తగ్గి ఫార్మా కంపెనీల లాభాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అమెరికాకు ఎగుమతి చేసే జనరిక్ ఔషధాల ధరలు పెంచేందుకు ఈ సుంకాలు అవకాశం కల్పిస్తాయి. దాంతో యూఎస్‌లో స్థానికంగా పోటీపడే వీలుండదని నిపుణులు చెబుతున్నారు.ప్రధానంగా అమెరికాలో భారత ఐటీ సర్వీసులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. యూఎస్ ఆధారిత కాంట్రాక్టులే ఇండియన్ ఐటీ కంపెనీలను అధికంగా ఆదాయాన్ని సమకూరుస్తున్నాయి. కరోనా తర్వాత చాలా మంది ఐటీ సిబ్బందికి లేఆఫ్స్ ప్రకటించిన కంపెనీలు ఇటీవలే పుంజుకుంటున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులకు అడ్డుకట్ట వేసేలా ట్రంప్ సుంకాలతో కంపెనీల రెవెన్యూ తగ్గే అవకాశం ఉంటుంది. దాంతో మళ్లీ లేఆఫ్స్ తప్పవని కొందరు అభిప్రాయపడు తున్నారు.విస్తృతంగా, విచ్చలవిడిగా విధించే సుంకాలు వాణిజ్య అసమతుల్యతకు దారితీయవచ్చు. ఇవి భారతదేశ ఎగుమతి ఆదాయాలను తగ్గిస్తాయి. వాణిజ్య లోటును పెంచుతాయి. పూర్తిగా అమెరికాపైనే ఆధారపడి పని చేస్తున్న భారతీయ కంపెనీలు ఆర్థిక అనిశ్చితిలోకి వెళ్లవచ్చు. సుంకాల తీవ్రతను తగ్గించేందుకు, పరస్పర ప్రయోజనాలను పొందడానికి భారత్ ఇప్పటికే అమెరికాతో వాణిజ్య చర్చలు ప్రారంభిం చింది. సమతుల్య వాణిజ్య సంబంధాలను పెంపొందిస్తూ, ఆర్థిక అంతరాయాలను తగ్గించేలా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని మార్కెట్ వర్గాలు కోరుతున్నాయి.

జాతీయం అంతర్జాతీయం

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో

భారత్ భేష్..

అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ నివేదిక

జనంసాక్షి:అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశా ల్లో భారత్ అత్యధిక వృద్ధిరే టును నమోదు చేస్తుందని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది.బడ్జెట్‌లో ఆదాయపన్ను పరంగా భారీగా కల్పించిన పన్ను మినహాయింపు ప్రయోజనాలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపును ప్రస్తావించింది. ఈ చర్యలతో భారత్ మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 6.5% వృద్ధి రేటును సాధించొచ్చన్న అంచనాలను ప్రకటించింది. 2024-25 సంవత్సరానికి మూడీస్ వృద్ధి అంచనాలు 6.7%తో పోలిస్తే తక్కువ కావడం గమనార్హం. ద్రవ్యోల్బ ణం గత ఆర్థిక సంవత్సరంలో సగటున 4.9 శాతంగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంత్సరంలో 4.5 శాతానికి దిగొస్తుందని తెలిపింది.వర్ధమాన దేశాల్లోకి పెట్టుబడుల ప్రవాహం, సరఫరా వ్యవస్థలు, భౌగోళిక రాజకీయాలను యూఎస్ వాణిజ్య విధానాలు మార్చివేయనున్నట్టు పేర్కొంది.

ఎయిమ్స్‌లో లాలూకు కొనసాగుతున్న చికిత్స

న్యూఢిల్లీ: ఆర్జేడీ అధ్యక్షుడు, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. లాలూ ప్రసాద్ వీపు, చేతులపై పుండ్లు పడినట్లు సమాచారం.దీంతో బుధవారం రాత్రి ఆయన్ని కార్డియో క్రిటికల్ కేర్ యూనిట్‌కి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.వైద్య బృందం ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తోంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం లాలూ వెంట ఆయన సతీమణి రబ్రీదేవి ఉన్నారు. వాస్తవానికి.. బుధవారం ఆయన ఢిల్లీకి బయలుదేరి నప్పటికీ.. విమానాశ్రయానికి చేరుకోగానే ఒక్కసారిగా రక్తపోటులో తేడా కనిపించింది. దీంతో వెంటనే పాట్నాలోని పరాస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలు కున్న అనంతరం ఢిల్లీ తరలించారు.లాలూ ఆరోగ్యంపై ఆయన తనయుడు, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ స్పందించారు. పరాస్ ఆసుపత్రి నుంచి లాలూను తొలుత ఎయిర్ అంబులెన్స్‌లో ఎయిమ్స్‌కు తరలించాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే ఆయన ఆరోగ్యం బాగానే ఉందని, ప్రయాణికుల విమానంలో వెళ్తానని చెప్పడంతో తీసుకెళ్లినట్లు చెప్పారు. తన తండ్రి చాలా ధైర్యవంతు డన్నారు. అయినప్పటికీ ఆయన ఆరోగ్యంపై ఆందోళనగా ఉందని తేజస్వి అంటున్నారు.76 ఏళ్ల చాలా ఏళ్లుగా మధుమేహంతో బాధపడుతుండడంతో ఇప్పటికే గుండె, కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి.

ఆకలికి అల్లాడుతున్నారు

గాజాలో పిల్లల పరిస్థితి వర్ణనాతీతం

తినడానికి ఏమీ లేక ఖాళీ జనం డొక్కలెండుతున్నాయి. గాజాకు మానవతా సాయాన్ని, ఆహార సరఫరాను ఇజ్రాయెల్ పూర్తిగా అడ్డుకోవడంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది.ఐరాసతో పాటు అంతర్జాతీయ సమాజం భారీ పరిమాణంలో పంపిన ఆహార నిల్వలన్నీ సరిహద్దుల వద్దే కుళ్లిపోతున్నాయి. గాజా ఏమో నిస్సహాయ స్థితిలో ఆకలితో యుద్ధం చేస్తోంది. రంజాన్ పండుగ సందర్భంగా కూడా కనీసం రొట్టెముక్కయినా దొరకని కుటుంబాలెన్నో...! ఇది చాలదన్నట్టు పిండి నిల్వలు కూడా పూర్తిగా నిండుకోవడంతో తాజాగా గాజాలో బేకరీలన్నీ మూతబడ్డాయి!!దాంతో సహాయక ట్రక్కులు గాజాలో అడుగు పెట్టి మూడు వారాలు దాటింది. 18 నెలల క్రితం యుద్ధం మొదలైనప్పటి నుంచీ గాజాకు ఇంతకాలం పాటు ఎలాంటి ఆహార సరఫరాలూ అందకపోవడం ఇదే తొలిసారి. దాంతో ఇంధనం తదితరాల కొరత తారస్థాయికి చేరింది. అంతేకాదు, కనీసం పిండి నిల్వలు కూడా లేని పరిస్థితి! దాంతో బుధవారం గాజాలోని బేకరీలన్నీ మూతబడ్డాయి. స్థానిక బేకరీ యజమానుల సంఘం చీఫ్ అబ్దెల్ నాసర్ అల్-అజ్రామి ఈ మేరకు ప్రకటించారు. "గిడ్డంగుల్లో పిండి పూర్తిగా అయిపోయినట్టు వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూఎఫ్‌పీ) మాకు తెలిపింది. ఇజ్రాయిల్ రఫా క్రాసింగ్ తదితరాలను తెరిచి సహాయక సామగ్రి, మానవతా సాయాలను తిరిగి గాజాలోకి అనుమతించేదాకా బేకరీలు పనిచేయబోవు"అని వెల్లడించారు.పాలస్తీనియన్ల ఆకలిని తీరుస్తున్న ప్రధాన వనరు రొట్టె మాత్రమే. చికెన్, మాంసం, కూరగాయలు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణం. అందుబాటులో ఉన్న ఇతర ఆహార పదార్థాలను రొట్టెను తింటూ రోజులు వెళ్లదీస్తున్నారు. "పరిస్థితి వివరించలేనంత దారుణంగా ఉంది. నా కుటుంబసభ్యులకు బ్రెడ్ కోసం ఉదయం 8 గంటల నుంచీ వెతుకుతున్నాను. డెయిర్ అల్-బలాహ్‌లోని అన్ని బేకరీల చుట్టూ తిరిగా. ఒక్కటి కూడా పనిచేయడం లేదు. పిండి లేదు. కట్టె లేదు. ఏమీ లేవు.కనీసం తాగేందుకు నీళ్లు కూడా లేవు. ఇంత దారుణం చూస్తామని ఎన్నడూ అనుకోలేదు"అని ఇబ్రహీం అల్ కుర్ద్ అనే స్థానికుడు వాపోయాడు. "పిల్లలు రాత్రి భోజనం చేయకుండానే పడుకుంటున్నారు. ఈ ఒక్క రాత్రికి ఓపిక పట్టండి, ఉదయాన్నే పిండి తెచ్చుకుందామని వారికి అబద్ధాలు చెబుతూ నిద్రపుచ్చుతున్నాం"అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. రఫా తదితర క్రాసింగ్‌లను తిరిగి తెరిచేలా ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి తేవాలని ఆయన వేడుకుంటున్నాడు.రొట్టెతో పాటు గాజావాసులకు వంట కోసం గ్యాస్‌ను కూడా బేకరీలే అందించేవి. అవి మూతబడటంతో తిండి వండుకోవడానికి కలపనే ఆశ్రయిస్తున్నారు. కానీ దానికీ తీవ్ర కొరతే ఉంది. కలపను బ్లాక్ మార్కెట్లో అడ్డగోలు ధరలకు అమ్ముతున్నారు. దాంతో అదీ జనానికి అందుబాటులో లేకుండా పోయింది. నూనె, ఈస్ట్ వంటి బేకింగ్ పదార్థాలు కూడా కొనలేని పరిస్థితి! బేకరీలు మూతబడటంతో పిండి ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. ఒక్క సంచీ ఏకంగా 400 షెకెల్స్ (115 డాలర్ల)కు అమ్ముతున్నారు. యుద్ధానికి ముందు 25 షెకెల్స్ ఉండేది. గత జనవరిలో స్వల్పకాలిక కాల్పుల విరమణ సందర్భంగా కూడా 35 షెకెల్స్‌కు దొరికేది. "ప్రజలు ఇప్పుడు యుద్ధ భయాన్ని, బాంబు దాడులను, వలస కష్టాలను, అన్నింటినీ మర్చిపోయారు.వారి ఆలోచనలన్నీ ఏ పూటకు ఆ పూట పిండి ఎలా దొరుకుతుందా అన్నదాని మీదే ఉన్నాయి"అని ఉత్తర గాజాకు చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అహ్మద్ డ్రెమ్లీ ఆవేదన వెలిబుచ్చారు. "యుద్ధం మొదలైనప్పుడు ప్రజలు ఆరోగ్యంగా, దేన్నయినా తట్టుకునే సామర్థ్యంతో ఉన్నారు. ఇప్పుడంతా మారిపోయింది. రొట్టెకు కూడా దిక్కు లేదు! దాంతో జనం ఏది దొరికినా తిని కడుపు నింపుకుంటున్నారు. కానీ కొద్ది రోజులుగా చాలామందికి తినేందుకు ఏమీ దొరకడం లేదు. బియ్యం కొనడానికి అప్పు చేస్తున్నారు. ఇంట్లో ఉన్నవన్నీ అమ్ముకుంటున్నారు. చాలామంది పాలస్తీనియన్లు రద్దీగా ఉన్న గుడారాల్లో బతుకీడుస్తున్నారు. కొందరైతే వీధుల్లోనే నిద్రపోతున్నారు. తిండి వండుకునే పరిస్థితులు కూడా లేవు"అంటూ గాజాలోని దైన్యాన్ని ఆయన వివరించారు."కాల్పుల విరమణ సమయంలో గాజాలోకి రోజుకు 500 నుంచి 600 ట్రక్కుల్లో సహాయక సామగ్రి వచ్చేది. ఇప్పుడన్నీ ఆగిపోయాయి. కాల్పుల విరమణ ముగిసి యుద్ధం తిరిగి మొదలైనప్పటినుంచీ ఘోరమైన మానవతా సంక్షోభం నెలకొంది. మార్చి 2 నుంచి గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ పూర్తిగా ఆపేసింది. ముఖ్యంగా బేకరీల మూతతో ఆహారం కోసం కేవలం వాటిపైనే ఆధారపడ్డ లక్షలాది మంది అల్లాడుతున్నారు. దిగ్బంధాన్ని తక్షణం ఎత్తేయకపోతే గాజాలో త్వరలోనే మరణమృదంగం తప్పదు"అని ఐక్యరాజ్యసమితి పాలస్తీనా శరణార్థుల ఏజెన్సీ (యూఎన్‌ఆర్డబ్ల్యూఏ) కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారి హెచ్చరించారు.

రైతులను వేస్ట్ ఫెల్లో అని దూషించిన ఐకెపి ఏపిఎం వినోద్

- ఘెరావ్ చేసి ఏపీఏంను అడ్డుకున్న రైతులు
- రైతులంటే అధికారులకు ఇంత నిర్లక్ష్యమా
- బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో ఘటన
- ఫోటో రైటప్, ఏపీఓ వినోద్ ను చుట్టుముట్టి నిలదీస్తున్న రైతులు

బోధన్, ఏప్రిల్ 3 (జనంసాక్షి)

: నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో గురువారం ఐకెపి ఎపిఎం వినోద్ రైతులను వేస్ట్ ఫెల్లో అని దూషించడంతో ఆగ్రహించిన రైతులు సదరు అధికారిని ఘేరావ్ చేయడంతో పాటు ఏపీఏంను చుట్టుముట్టి నిలదీశారు. ఇక వివరాల్లోకి వెళితే... బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో గత సంవత్సరం ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. అయితే గతంలో నిర్వహించిన కేంద్రం నిర్వాహకులు రైతుల నుండి సరైన రీతిలో ధాన్యమును తీసుకోవడంలో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని రైతులు ఐకెపి ఏపీఏం వినోద్, సిసి సురేందర్ గౌడ్ లకు వివరించారు. అంతేకాకుండా ప్రస్తుతం ఐకెపి మహిళలకే కొనుగోలు కేంద్రం కేటాయించడంతో గతంలో జరిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిసి ఐకెపి అధికారులకు ఫోన్లో సంప్రదించగా ఎలాంటి జవాబు లేదని రైతుల స్పష్టం చేశారు. ఈ విషయంలో గ్రామానికి చెందిన ఓ రైతు మాట్లాడుతూ రైతుల సమస్యలను పట్టించుకోవాలని కోరగా అందుకు ఏపిఎం వినోద్ కేవలం నీ సమస్య ఉంటే చెప్పు ఇతరుల సమస్య నీకు ఎందుకు అని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన రైతు నేను ఒక్క రైతు మాత్రమే కాదు గ్రామంలోని రైతులందరూ సమానమేనని ఈ విషయంలో తారతమ్యాలు చూపించవద్దని స్పష్టం చేశారు. దాంతో ఆగ్రహించిన ఏపీఏం వినోద్ రైతులు వేస్ట్ ఫెల్లో అంటూ దూషించడంతో ఒక్కసారిగా కోపోద్రిక్తులైన రైతులు ఒక్కసారిగా ఏపీఏంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను వేస్ట్ ఫెల్లో అనే అధికారులు రైతుల ధాన్యమును ఏ విధంగా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ప్రతీ ఒక్కరికి అన్నం పెట్టే రైతునే సదరు ఏపిఎం వినోద్ హేళన చేసి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించాలని రైతులు కోరితే సదరు ఏపిఎం వినోద్ రైతులను వేస్ట్ ఫెల్లో అని దూషించడంను రైతులు జీర్ణించుకోలేకపోయారు. ఓ దశలో ఏపిఎం వినోద్ అక్కడి నుండి వెళ్లే ప్రయత్నం చేయగా రైతులు ఆయన వాహన తాలాన్ని తీసుకొని మొదట రైతులను వేస్ట్ ఫెల్లో అన్న దానికి సమాధానం చెప్పి కదలాలని మొండికేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రైతులను సముదాయించడంతో ఐకెపి అధికారులు అక్కడ నుండి వెళ్లిపోయారు. ప్రభుత్వ అధికారులు అంటే ప్రజల సర్వెంట్ అనే విషయాన్ని మరిచిపోయి రైతులను చులకన చేసి మాట్లాడిన ఏపిఎం వినోద్ పై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతే రాజ్యం అన్న దేశంలో రైతులు అధికారుల నుండి ఇలాంటి మాటలు పడే దౌర్భాగ్యం ఏర్పడడం దురదృష్టకరమని చెప్పవచ్చు. ఈ విషయమై ఐకెపి ఎపిఎం వినోద్ ను వివరణ కోరగా, రైతులకు వేస్ట్ మాటలు మాట్లాడకండి అనడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రైతుల కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అయితే రైతులు పొరపాటుతో అపార్థం చేసుకోవడం జరిగిందని ఏపీఎం వినోద్ స్పష్టం చేశారు.

తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ

ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 03(జనంసాక్షి)

: ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన పేదలు అనేక ఇబ్బందులు గురయ్యారని, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సరిపడా సన్న వదలను రైతులు పండించారని, రైతులు పండించిన సన్న వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించి తిరిగి పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించడంతో రాష్ట్రంలో కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అదే తరహాలో పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించాలని నిర్ణయం చేసి మొదటి దఫాగా 6 వేలు ఇప్పటికే అందించడం జరిగిందని రానున్న రోజులలో మరో ఆరువేల రూపాయలు అందిస్తామని అన్నారు. కూలీ పనికి వెళ్తున్న కూలీలు తమ పేర్లను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలలోని మహిళలు పలు వ్యాపారాలు చేసుకోవడానికి ఇప్పటికే జిల్లాలో 251 కోట్ల రూపాయలను

అందించామని, 9 కోట్ల వడ్డీ రూపాలను వారి ఖాతాలో జమ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు రానున్న రోజులలో నూతన రేషన్ కార్డులను అందిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడు తూ, తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం మంగపేట, కన్నాయి గూడెం (గ్రామం చింతగూడెం) కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, ఏటూరునాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిన ఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు రవీందర్ రెడ్డి, ఎం వేణుగోపాల్, ఎంపీడీవోలు రామకృష్ణ, రాజ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

ఫోటోలు. బ్యాంకర్ల తో మాట్లాడుతున్న కలెక్టర్.

హాజరైన వివిధ బ్యాంకుల మేనేజర్లు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (జనంసాక్షి)

యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసంపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలి టీలు,మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందన్నారు.సబ్సిడీ మంజూరైన యూనిట్లకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలన్నారు.

స్క్రినింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలన్నారు.వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు రూ 50 వేల నుంచి 4 లక్షల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖా స్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని ,నిర్దేశించు కున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించా రు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, యుబిఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్,బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 3, (జనంసాక్షి)

: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. గురువారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని మిట్టపల్లిలో వాటర్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వాటర్ షెడ్డు యాత్రను ప్రారంభించారు. నీటి సంరక్షణ ప్రాధాన్యతపై గ్రామములో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ... వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాది ంచవచ్చని అన్నారు. పరిశుభ్రత ఆరోగ్యం పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. నీటి సంరక్షణ ప్రాథమిక భూ సారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్డు ప్రాజెక్టులను ముందుకు తీసుకెల్లాడం ఎంత అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్తరా లకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ డిపిఓ వెంకటేశ్వరరావు పిఈఓ గణపతి తాసిల్దార్ వనజరెడ్డి ఎంపిటిఓ సత్యనారాయణ ఎంపీ ఓ శ్రీపతి బాబురావు ఏపీఎం రాజకుమార్ ఏపీఓ బాలయ్య మహిళా సంఘాల సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

పిట్లం,ఏప్రిల్04,(జనంసాక్షి)

జొన్న రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి,కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ దగ్గర కూర్చుని నియోజకవర్గంలో ఎక్కువమంది రైతులు జొన్న పంటలను పండిస్తున్నారని తెలిపి,జొన్న కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ హయంలో ఏర్పాటు చేయించామని తెలిపారు.కావున నియోజకవర్గంలో వెంటనే జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేష్,సీనియర్ నాయకుడు అన్నారం వెంకట్ రాంరెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నర్సగౌడ్,లక్ష్మా రెడ్డి,విజయ్,పాండు పాటిల్,రాజు తదితరులు పాల్గొన్నారు

కమలాపురంలో ఎండు గంజాయి స్వాధీనం..

సుమారు 25వేల రూపాయల విలువ ఎండు గంజాయి స్వాధీనం

మంగపేట ఏప్రిల్ 03(జనంసాక్షి)

: మండలంలోని కమలాపురం నుండి రామన్నగూడెం వెళ్లే మార్గంలోని గోదావరి ఇంటెక్వెల్ మూలమలుపు వద్ద సుమారు 25 వేల రూపాయల విలువగల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు. ఎస్సై పివిఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు కమలాపురం ఇంటెక్వెల్ మూలమలుపు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏటూర్ నాగారం మండలం శంకర్రాజుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మోహన్ రావు (19) అనే యువకుడు పోలీసులను చూసి పారిపోతుండగా వెంటనే వెంబడించి పట్టుకొని విచారించగా ఆయన వద్ద సుమారు 25 వేల రూపాయల విలువ గల 475 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్ లభించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో సెకండ్ ఎస్సై సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, కానిస్టేబుల్స్ రమేష్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య అందరికీ ఆదర్శ ప్రాయుడు..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అందరికీ ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. దోపిడి వ్యవస్థ, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా యువతను కూడగట్టుకుని దొరలు, భూస్వాములపై పోరాటం చేశారని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని ఆయన ఆశయాలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ, యాదవ, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాటం అజరామరం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 03(జనంసాక్షి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం అజరామరం అని స్థానిక ఎమ్మెల్యే మాడిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొడ్డి కొంరయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై కొమురయ్య చేసిన పోరాటం చరిత్ర మరిచిపోలేదన్నారు. ఈ ప్రాంతం లో విస్నూరు దేశముఖ్ రాపాక రాంచంద్రారెడ్డి ఆగడాలపై కొంరయ్య తిరుగుబావుటా ఎగుర వేశారని అన్నారు. ఆయన చేసిన తిరుగుబాటును దేశముఖ్ గూండాలు కొండయ్యను కాల్చి చంపారని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొండయ్య అని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రా పాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి. మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్. గోనె మహేందర్, నోముల సతీష్, గాదేపాక భాస్కర్. కారుపోతుల శ్రీనివాస్, బొమ్మగాని బాస్కర్, ఎండి మదర్. నలమాస రమేష్, మాదాసు హరీష్. పులి గణేష్, ఉన్నారు. అంతకు ముందు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో కుర్మ సంఘం మం డల కమిటి అధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా రాజీవ్ చౌరస్తాలోని కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిం చారు.ఈ కార్యక్రమంలో నకీర్త యాకయ్య, నోముల సతీష్, మల్యాల పర్శరాములు, మంగ శోభన్ బాబు, బేజాడి సురేష్, నోములు బీరప్ప, మజ్జిగ కుమారస్వామి, పడిశ అశోక్, ప్యారపు కుమార్, గూడ దామోదర్ తదితరులు ఉన్నారు.

విశాఖకు రండి

సన్‌రైజర్స్ జట్టుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆఫర్

విశాఖపట్నం: సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆఫర్ ఇచ్చింది. హెచ్సీఏతో సన్‌రైజర్స్ వివాదం నేపథ్యంలో పన్ను మినహాయింపులు, ఇతర సహకారం అందిస్తామని తెలిపింది. ఈ ఐపీఎల్ సీజన్లో మిగిలిన మ్యాచ్లను విశాఖపట్నంలో నిర్వహించాలని ప్రతిపాదించినట్లు ఏసీఏ వెల్లడించింది. సన్‌రైజర్స్ జట్టు నుంచి సమాధానం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపింది.

ఆమెనే ప్రేయసి

టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధవన్ క్రికెట్‌కు దూరమై చాన్నాళ్లు అవుతోంది. అయితే ఇతర విషయాల వల్ల అతడు వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా చాంపియన్స్ ట్రోఫీ-2025 సమయంలో ధవన్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాడు. విడాకుల తర్వాత ఒంటరిగా ఉంటున్న ఈ సీనియర్ ప్లేయర్.. చాంపియన్స్ ట్రోఫీలో ఓ అందమైన అమ్మాయితో కలసి కనిపించాడు. దీంతో ఆమె అతడి కొత్త గర్ల్‌ఫ్రెండ్ అంటూ రూమర్స్ వినిపించాయి. అయితే ఆ తర్వాత వాళ్లు మళ్లీ జంటగా కనిపించకపోవడంతో వాటికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. అయితే తాజాగా దీనిపై ధవన్ హింట్ ఇవ్వడంతో మళ్లీ రూమర్స్ జోరందుకున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల సమయంలో ధవన్ పక్కన ఓ మిస్టరీ గర్ల్ కనిపించి ంది. ఆమె పేరు సోఫీ షైన్ అని, తనది ఐర్లాండ్ అని వినిపించింది. ధవన్‌తో ఆ అమ్మాయి డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు వినిపించాయి. అయితే దీనిపై అటు ఆ మిస్టరీ గర్ల్ గానీ ఇటు ధవన్ గానీ రియాక్ట్ కాకపోవడం, మళ్లీ ఎక్కడా జంటగా కనిపించక పోవడంతో దీన్ని

అంతా మర్చిపోయారు. అయితే తాజాగా తన న్యూ రిలేషన్‌షిప్‌పై ధవన్ ఓపెన్ అయ్యాడు. ఓ ఇంటర్వ్యూలో భాగంగా అతడు మాట్లాడుతూ.. తాను ఎవరి పేరు తీసుకోబోనని, అయితే ఈ గదిలో ని అత్యంత అందమైన అమ్మాయే తన గర్ల్‌ఫ్రెండ్ అని చెప్పాడు.

వెంకటేష్ అయ్యర్ మెరపు దాడి

స్వంత మైదానం ఈడెన్ గార్డెన్స్‌లో కూడా కోల్‌కతా బ్యాటర్లు చెలరేగారు. ఆరంభంలో వేగంగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. అయితే రఘువంశీ (50) హాఫ్ సెంచరీతో పాటు వెంకటేష్ అయ్యర్ (29 బంతుల్లో 3 సిక్స్‌లు, 7 ఫోర్లతో 60) వేగవంతమైన అర్ధశతకం చేయడంతో కోల్‌కతా కోలుకుంది.
కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడుతున్న సంగతి తెలిసిందే. టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది.
బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. డికాక్ (1)ను ప్యాట్ కమిన్స్, సునీల్ నరైన్ (7)ను మహ్మద్ షమీ పెవిలియన్‌కు చేర్చారు. 16 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కోల్‌కతాను రహానే, రఘువంశీ ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు 80 పరుగులు జోడించారు. ఆ తర్వాత వెంట వెంటనే వీరిద్దరూ అవుటైపోయారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన వెంకటేష్ అయ్యర్ (60), రింకూ సింగ్ (32) వేగంగా బ్యాటింగ్ చేసి కీలకమైన పరుగులు చేశారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్, షమీ, అన్సారీ, మెండిస్, హర్షల్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఆరంభంలో పరుగులు కట్టడి చేసిన హైదరాబాద్ బౌలర్లు స్లాగ్ ఓవర్స్‌లో మాత్రం భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ముఖ్యంగా అయ్యర్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. దీంతో కోల్‌కతా భారీ స్కోరు నమోదు చేయగలిగింది. మరి, ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ గెలవాలంటే 201 పరుగులు చేయాల్సిందే.

పేకమేడలా కుప్పకూలిన టాపార్డర్

ఐపీఎల్ చరిత్రలో రికార్డు స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్‌కు కోల్‌కతా బౌలర్లు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. వైభవ్ అరోరా, హర్షిత్ రానాల విజృంభణతో టాపార్డర్ కుప్పకూలింది. డేంజరస్ ట్రివిస్ హెడ్(4).. అభిషేక్ శర్మ(2), ఇషాన్ కిషన్(2)లు నిమిషాల వ్యవధిలోనే పెవిలియన్‌కు క్యూ కట్టారు. 201 ఛేదనలో టాప్ గన్స్ 9 పరుగుల లోపే డగౌట్ చేరారు. 4, 2, 2.. టీ20 ఫార్మాట్‌లో విధ్వంసక ఆటగాళ్ల స్కోర్లివి. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా బౌలర్ల ధాటికి పట్టుమని 10 నిమిషాలు కూడా క్రీజులో నిలవలేదు సన్‌రైజర్స్ ఓపెనర్లు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లో బౌండరీ బాదిన హెడ్.. ఆ వెంటనే భారీ షాట్ ఆడి హర్షిత్ రానాకు చిక్కాడు. 4 పరుగుల వద్ద తొలి వికెట్ పడడంతో.. అభిషేక్, ఇషాన్‌లపై ఒత్తిడి పెరిగింది. బౌండరీ లక్ష్యంగా ఆడిన వీళ్లిద్దరూ అయ్యర్, రహానేకు క్యాచ్ ఇచ్చి స్వల్పస్కోర్‌కే డగౌట్ చేరారు.

ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ సొంత మైదానంలో బోణీ కొట్టి పాయింట్ల ఖాతా తెరిచింది. తదుపరి మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌తో తలపడనుంది ముంబై. ఈ మ్యాచ్ కోసం ఉత్తరప్రదేశ్ చేరుకున్నారు ఇరుజట్ల ఆటగాళ్లు. కీలకమైన ఈ మ్యాచ్‌కు ముందు ముంబై స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అయోధ్య రాముడిని దర్శించుకున్నాడు. భార్య దేవిశ యాదవ్‌తో కలిసి బాల రాముడికి పూజలు చేసి.. ఆశీర్వాదం తీసుకున్నాడు సూర్య.

షమీ సోదరి అత్తే సూత్రధారి!

'ఉపాధి హామీ' నిధుల మోసం..

టీమ్ ఇండియా స్టార్ పేసర్ షమీ ప్రస్తుతం ఐపీఎల్ (2025) ఆడుతున్నాడు. కానీ, అతడి కుటుంబానికి చెందిన వార్తలతో హాట్ టాపిక్ గా మారాడు. తన సోదరి పేరు ఉపాధి హామీ పథకం లబ్దిదారుల జాబితాలో ఉండటమే దానికి కారణం. ఆమె భర్త కూడా కూలి డబ్బులను తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే, దీనింతటికీ షమీ సోదరి అత్త గులె ఆయేషానే కారణమని ప్రచారం సాగుతోంది. ఆమె ఉత్తరప్రదేశ్లోని అమ్రోహా గ్రామ పెద్దగా వ్యవహరిస్తున్నారు. ఆయేషానే ముందుండి తన కుటుంబసభ్యుల పేర్లను జాతీయ ఉపాధి హామీ పథకం లబ్దిదారుల జాబితాలో పొందుపరిచినట్లు ప్రాథమిక విచారణలోనూ తేలిందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే జిల్లా స్థాయి విచారణ జరుగుతోందని.. జాబితాలోని పేర్లను తొలగించినట్లు జిల్లా మెజిస్ట్రేట్ నిధి గుప్తా వెల్లడించారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
"స్థానిక అధికారులతో కూడిన బృందం విచారణ చేస్తోంది. ఎలాంటి పని చేయకుండానే 18 మంది ఉపాధి పథకం ద్వారా వేతనాలు తీసుకున్నట్లు గుర్తించాం. అందులో షమీ సోదరి షబీనా, ఆమె భర్త జ్నావి, అతడి సోదరులు ఆమిర్ సుహైల్, నస్రుద్దీన్, షేఖు ఉన్నారు. వీరితోపాటు గ్రామ పెద్ద గులే ఆయేషా పేరు కూడా ఉంది. వారి కుమారులు, కుమార్తెలను ఇందులో చేర్చినట్లు తెలుస్తోంది" అని డీఎం నిధి గుప్తా తెలిపారు.

రబాడపై కక్షగట్టిన బీసీసీఐ

ఐపీఎల్ లేటెస్ట్ ఎడిషన్‌లో వరుసగా రెండో విక్టరీ కొట్టింది గుజరాత్ టైటాన్స్. నిన్న ఆర్సీబీతో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల భారీ తేడాతో విజయం సాధించింది గిల్ సేన. ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో 4వ స్థానానికి ఎగబాకింది జీటీ. ఇదే జోరులో మరిన్ని మ్యాచుల్లో నెగ్గి ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లాలని చూస్తోంది. అయితే అంతా బాగానే ఉన్నా స్టార్ పేసర్ కగిసో రబాడతో గుజరాత్ టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. భారత క్రికెట్ బోర్డు ఆదేశాలతో రబాడతో జీటీ ఆడుకుంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

బీసీసీఐ ఆదేశాలతోనే..

ఈ ఐపీఎల్ ఆరంభంలో దాదాపుగా ఆరేడు మ్యాచుల్లో అన్ని జట్లు 200 ప్లస్ స్కోర్లను బాదాయి. దీంతో రబాడ మాట్లాడుతూ.. పిచ్‌లు మరీ ఫ్లాట్‌గా ఉన్నాయని.. ఇది క్రికెట్ కాదు, బ్యాటర్ల గేమ్‌గా అనిపిస్తోందన్నాడు. బ్యాట్-బాల్‌కు మధ్య బ్యాలెన్స్ లేనప్పుడు గేమ్ ఇలాగే ఉంటుందని, ఇలాగేనా మ్యాచులు నిర్వహించేది అంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఐపీఎల్ నిర్వాహకులు, బీసీసీఐపై సీరియస్ అయ్యాడు రబాడ. దీంతో ఆ తర్వాత నుంచి పిచ్‌లు మారడం, 200 లోపే స్కోర్లు నమోదవడాన్ని గమనించొచ్చు. ఈ క్రమంలోనే తమపై సీరియస్ అయిన రబాడను టీమ్‌లోకి తీసుకోవద్దని జీటీ మేనేజ్‌మెంట్‌కు బీసీసీఐ నుంచి ఆదేశాలు వెళ్లాయని సోషల్ మీడియాలో రూమర్స్ వస్తున్నాయి. అందుకే నిన్న ఆర్సీబీతో పోరులో అతడ్ని ఆడించలేదని టాక్. ఇది తెలిసిన నెటిజన్స్.. ప్రశ్నించడం కూడా పాపమేనా.. ఏం తప్పు చేశాడని రబాడను వేధిస్తున్నారని ఫైర్ అవుతున్నారు.

కావాలనే తప్పించారా..

ఆర్సీబీతో మ్యాచ్‌లో రబాడను టీమ్‌లోకి తీసుకోలేదు జీటీ. దీనికి ఆ జట్టు సారథి శుబ్‌మన్ గిల్ చెప్పిన కారణం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వ్యక్తిగత కారణాల వల్ల రబాడను ఆడించడం లేదని అన్నాడు. దీంతో లేనిపోని సందేహాలు తలెత్తుతున్నాయి. టోర్నీలో ఆడదామని వచ్చిన ప్లేయర్ బరిలోకి దిగకపోవడానికి పర్సనల్ రీజన్స్ ఏం ఉంటాయా.. అని అంతా ఆలోచనల్లో పడ్డారు. గుజరాత్-ముంబై మధ్య జరిగిన గత మ్యాచ్‌లో రబాడ ఆడాడు. అతడు ఫుల్ ఫిట్‌గా కనిపించాడు. గాయాలేమీ లేవు, పర్సనల్ రీజన్స్ వల్లే ఆడట్లేదని గిల్ అన్నాడు. దీంతో అతడ్ని కావాలనే తప్పించారా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప కట్టడం తెల్వని ఏకైక సీఎం

- ఆరు గ్యారెంటీలు కాదు... అరగ్యారెంటీలు కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
- ట్రస్టు నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్‌రావు
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సంత్ సేవాలాల్, మహాత్మా గాంధీల విగ్రహాల ఆవిష్కరణ

కడ్తాల్ ఏప్రిల్ 3 (జనంసాక్షి) :
జర్పుల రాధా కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పేద ప్రజల కలలను సహకారం చేస్తూ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి అందించడం అభినందనీయమని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిలు అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఇంటిని మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజలకు సేవ చేస్తే పరమాత్ముడికి సేవ చేసినట్లేనని అన్నారు.ట్రస్టు చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలు అమోఘమన్నారు.మున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ,మహనీయుల విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు.తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని విమర్శించారు.ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు.దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి సర్కార్‌ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి,తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్,జడ్పిటిసిలు అనురాధపత్యా నాయక్,విజితా రెడ్డి,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు,ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు

మట్టిని తరలిస్తున్న యజమానిపై కేసు నమోదు

తలకొండపల్లి ఏప్రిల్ 03(జనంసాక్షి):
అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను హిటాచిని తల కొండపల్లి ఎస్సై శ్రీకాంత్ సీజ్ చేశారు.ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం. తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని పడకల్ గ్రామ శివారులో ఉన్న వీరన్న కుంటలో గురువారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమాచారం తలకొండపల్లి తాహసిల్దార్ నాగార్జున కు రావడంతో ఎమ్మార్వో ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్,రెవిన్యూ సిబ్బంది తనిఖీకి వెళ్ళగా అక్కడ మట్టితోవుతున్న హిటాచి,రెండు టిప్పర్లు దర్శనమిచ్చాయి. అను మతి లేకుండా మట్టిని టిప్పర్లతో అక్రమంగా రవాణా చేస్తున్నారని రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యజమాని పాండు రంగారెడ్డిపై కేసు నమోదు చేసి,హిటాచి,రెండు టిప్పర్లను సీజ్ చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏ.శ్రీకాంత్ తెలిపారు.

హెచ్‌సియూ విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

చేవెళ్ల, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ, భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిరసన తెలుపుతూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ పిలుపు మేరకు చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తేల్లి అనంత్ రెడ్డి బీజేవైఎం ఆధ్వర్యంలో చేవెళ్ల చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంకుశ విధానాలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వం విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, పోలీసులు నిర్భీందంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. భారతీయ జనతా యువమోర్చా నాయకత్వం విశ్వవిద్యాలయ భూములను, పర్యావరణాన్ని, విద్యార్థుల హక్కులను కాపాడే దిశగా ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిరంకుశ విధానాలను తిప్పికొట్టే వరకు నిరసనలు కొనసాగు తాయని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, బిజెపి మండల అధ్యక్షులు అత్తేల్లి అనంతరెడ్డి, కుంచం శ్రీనివాస్, మల్గారి వైభవ్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాజ మల్లేష్, శివకుమార్, ప్రవీణ్, భాస్కర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, మల్గారి మధుకర్ రెడ్డి, బర్ల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, గోవర్ధన్, శ్రీకాంత్, కరుణాకర్, శివ శంకర్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదనపు ఓట్లను తొలగిస్తాం : డిసివి ప్రశాంతి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) : నియోజకవర్గం పరిధిలో అదనపు ఓట్లు, డబుల్ ఓట్లు, కొన్ని మృతి చెందిన వారి ఓట్లు తదితర ఓట్లను నియోజకవర్గ ఓటర్ల జాబితా లిస్ట్ నుండి తొలగించాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో గురువారం అఖిలపక్ష నాయకులతో కలిసి ఆమె సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు యావత్ భారతదేశం లోనే శేరిలింగంపల్లి ప్రాంతానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, చారిత్రాత్మకమైన నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదం వైపు నడిపించడంతోపాటు ఎన్నికలను సైతం పారదర్శకంగా నిర్వహించడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక బాధ్యతను పోషిస్తున్న అఖిలపక్షం నాయకులు ముందుకు వచ్చి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. జనజీవన స్రవంతిలో కొంతమంది ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారిపోయే క్రమంలో కొన్ని సందర్భాలలో వారి ఓట్లు అలాగే ఉండిపోతాయని, నిర్దిష్టమైన సమాచారం లేకపోవడంవల్ల కొందరు మృతి చెందిన వారి ఓట్లు సైతం హోటల్లో జాబితాలో ఇంకా కొనసాగుతూ వస్తున్నాయని, మరికొందరికి నియోజకవర్గ పరిధిలోని రెండు, మూడు ప్రదేశాలలో ఓట్లు ఉండడం గమనించాల్సిన విషయం అన్నారు. నిష్పక్షపాతంగా, నిజాయితీగా అలాంటి అదనపు ఓట్లను నియోజకవర్గ జాబితా నుండి తొలగించి ఎలాంటి అపోహలు లేని పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియను కొనసాగించడానికి అధికారులుగా తాము ముందుకు వస్తున్నందున ప్రతి రాజకీయ పార్టీ నుండి పూర్తిస్థాయి సహకారం లభించాల్సిన అవసరం ఉందన్నారు. పారదర్శకతను, తమ చిత్తశుద్ధిని చాటుకోవడానికే అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించడం జరిగిందని, దీనిని గమనంలో పెట్టుకొని అదే స్థాయిలో ప్రతి ఒక్కరి నుండి తమకు తోడ్పాటు లభిస్తుందన్న ఆశాభావాన్ని నాయకుల ముందు వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో బూత్ స్థాయిలోనే బూత్ లెవెల్ అధికారులు ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం నిర్దిష్టమైన సమాచారాన్ని సేకరించి అదనంగా ఉన్న ప్రతి ఓటును తొలగించడం జరుగుతుందని, తద్వారా రాజకీయ గందరగోళానికి సైతం ముగింపు పలకవచ్చని డిప్యూటీ కమిషనర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పెద్దెముల్‌లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

పెద్దెముల్ ఏప్రిల్ 3(జనంసాక్షి):
ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంఅన్ని తాండూర్ శాసన సభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దెముల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని జనగాం గ్రామంలో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఉచిత సన్నబియ్య పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ. 2700 కోట్ల అదనపు భారాన్ని భరించి ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం ఇచ్చే నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమైన కార్యక్రమని అన్నారు.ప్రభుత్వ సంక్షే మ పథకాల ఉద్దేశ్యం,సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి,వారి

జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దారా సింగ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య. వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి, టిపీసీసీ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎండి రియాజ్, మండల పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్, పర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రారం మహిపాల్ రెడ్డి. యు మల్లేశం, కొమ్ము గోపాల్ రెడ్డి, డివై నర్సింలు, కోహిర్ రవిశంకర్, ఇందుర్ ప్రకాష్, గజిపూర్ లాల్ రెడ్డి, మంబాపూర్ మైపుస్, తహసిల్దార్ వెంకటేష్, ప్రసాద్, ఆర్ఐ, రిచర్డ్ సైమన్. అవినాష్, వివిధ గ్రామా ల రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
04 ఏప్రిల్ 2025

నెరవేరబోతున్న దశాబ్దాల కల

- అడవుల జిల్లాలో ఎయిర్‌పోర్టు
- పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్
- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు.

2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్కంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానాశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయుసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. 2019కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విమానాశ్రయం నెలకొల్పితే ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. అంతర్జాతీయ స్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుందని.. ఉత్తర భారతంతో తెలంగాణకు రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుందని అంతా కోరుకుంటున్నారు. ఇటీవల ఎంపీ నగేశ్ ఇటీవల పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి వినతి పత్రం అందించడం.. అటు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని పలు మార్లు ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు ఇవ్వాలంటూ కోరడం.. శాసన సభలో ఆదిలాబాద్ విమానశ్రయ అంశాన్ని లేవనెత్తడం జరిగాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం ఆదిలాబాద్ అభివృద్ధికి, విమానాశ్రయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కలిసిరావాలని కోరడం.. అందరూ ఆశించినట్టుగానే కేంద్రం నుండి ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై సానూకూల ప్రకటన రావడంతో అన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఆశలు నెరవేరినట్టే.

ప్రియుడి మోజులో కన్నపిల్లను కడతేర్చిన కసాయి

- రజితను, ప్రియుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

సంగారెడ్డి, ఏప్రిల్3 (జనంసాక్షి) : అమీన్‌పూర్ లో తల్లి తన కడుపున పుట్టిన పిల్లలకు విషమిచ్చి కడతేర్చిన ఘటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అమ్మతనానికి మాయని మచ్చగా రజిత అనే మహిళ ప్రియుడి మోజులో పడి ముగ్గురు పిల్లలను మృత్యుఒడికి చేర్చింది. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రజితను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ముగ్గురు పిల్లల్ని చంపిన తల్లి రజితను పోలీసులు అరెస్ట్ చేశారు. తల్లి రజితతో పాటు– ప్రియుడు శివను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. ఓ పార్టీలో శివ అనే వ్యక్తితో రజితకు పరిచయం ఏర్పడింది. పదో తరగతి వరకు శివతో కలిసి రజిత చదువుకుంది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. కొన్ని నెలల నుంచి శివతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది రజిత. ఈ క్రమంలో శివతో కలిసి బతకాలని రజిత ప్లాన్ చేసింది.. పెళ్లి అయి ముగ్గురు పిల్లలు ఉన్నందున తనతో ఉండేందుకు ప్రియుడు శివ నిరాకరించాడు. పిల్లల్ని చంపి వస్తే తనతో జీవించేందుకు అవకాశం ఇస్తానని శివ చెప్పాడు. పిల్లలకు పెరుగులో విషం కలిపి చంపేయాలని రజితకు సలహా ఇచ్చాడు. పిల్లలు చచ్చిపోతే భర్త చెన్నయ్యను పోలీసులు అరెస్టు చేస్తారని ఐడియా ఇచ్చాడు. ప్రియుడు శివ ఇచ్చిన ఐడియాతోనే ముగ్గురు పిల్లల్ని చంపి కడుపు నొప్పి నాటకం ఆడింది తల్లి రజిత. పిల్లలు ముగ్గురు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8) కూడా విగతజీవులై పడిపోయారు. భార్య రజిత కడుపునొప్పిగా ఉందని చెప్పడంతో చెన్నయ్య ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు. మొదట పోలీసులు చెన్నయ్య మీదే అనుమానం పెట్టుకున్నారు. కానీ, విచారణలో రజిత అసలు బాగోతం వెలుగుచూసింది.

కలెక్టరేట్ పేలుస్తామంటూ ఫేక్ మెయిల్

నాగర్ కర్నూల్, ఏప్రిల్3 (జనంసాక్షి) : జిల్లా కలెక్టరేట్ కి బాంబు బెదిరింపు కలకలం రేపింది. కలెక్టర్ మెయిల్ కి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. మధ్యాహ్నం 03:30 గంటలకు కలెక్టరేట్ ని పేలుస్తామని బెదిరింపు మెయిల్ వచ్చినట్లు– అధికారులు గుర్తించారు. దీంతో కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. బాంబు బెదిరింపుపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ అక్కడికి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం ఫేక్ బెదిరింపు మెయిల్ అని కలెక్టర్ ఆఫీస్ ఈవో చంద్రశేఖర్ తేల్చారు. ముప్పల లక్ష్మీనారాయణ పేరుతో మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తి మెయిల్లో అల్లాహు అక్బర్ అని పెట్టినట్లు తెలిపారు.

సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

- విద్యార్థులకు అండగా ఉంటాం : రఘునందన్

హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు– కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు– కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

- ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం

అమరావతి, ఏప్రిల్3 (జనంసాక్షి) : మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు.

400 ఎకరాలు వర్సిటీ కోసమే వాడాలి

- వక్తల అభిప్రాయం

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : హెచ్‌సీయూలో బుల్డోజర్లతో జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని, ఈ 400 ఎకరాల విశ్వవిద్యాలయాలకు మాత్రమే వాడాలని వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం లమాఖాన్‌లో మహిళా సంఘాలు, ట్రాన్స్ జెండర్ జెఎసి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ఖండిస్తూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ 1973లో ఇందిరా గాంధీ ప్రత్యేక చట్టం ద్వారా 2300 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ధారాదత్తం చేశారని, ఇందులో 400 ఎకరాలు చంద్రబాబునాయుడు ఐఎన్‌జి భారతకు అప్పగించగా తర్వాత వచ్చిన వైఎస్ ప్రభుత్వం దాన్ని అక్రమమని కోర్టులో వేశాడని గుర్తు చేశారు. ఈ మధ్యనే 2024లో ఈ భూమి ప్రభుత్వానికి చెందిందే అని కోర్టు ఆర్డర్ రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ భూములను ఆక్రమించు కొనడానికి మొన్న ఆదివారం బుల్డోజర్లతో అక్కడ చెట్లను తొలగిస్తుండగా విద్యార్థులు దీన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని తెలిపారు. అమ్మాయిల బట్టలు లాగి కొట్టగా, ఎంతమంది గాయపడ్డారని, దీన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ చర్యలు ఖండిస్తూ సమావేశం తీర్మానం చేశారు. వెంటనే పోలీసులను యూనివర్సిటీ నుండి పంపించి వేయాలని, బుల్డోజర్లతో జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం కరెక్ట్ కాదని ఈ 400 ఎకరాలు విశ్వవిద్యాలయాలకు మాత్రమే వాడాలని సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాలు, వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఓయూ, టీఐఎస్ఎస్ ఈఎఫ్ఎల్‌యూలు విద్యార్థులు పాల్గొని హెచ్‌సీయూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. హెచ్‌సీయూ నుండి పాల్గొన్న ఆకాష్, త్రివేణి తమ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని తెలిపారు. సీఎంఎస్ నుంచి జ్యోతి, పిఓడబ్ల్యూ నుంచి సంధ్య, స్వతంత్ర జర్నలిస్టు సజయ, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్, రమా మేల్కోటే, హైకోర్టులో పిటిషన్ వేసిన పర్యావరణవేత్త బాబురావు, వీక్షణం నుండి వేణుగోపాల్ తదితరులు పాల్గొని విద్యార్థుల పోరాటానికి మద్దతు తెలిపారు.

సచివాలయ ముట్టడికి లెఫ్ట్ విద్యార్థుల యత్నం

హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : కంచ గచ్చిబౌలిలోని భూముల వివాదం నేపథ్యంలో తెలంగాణ సచివాలయం ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాలు యత్నించాయి. ప్రభుత్వ విధానాలను తూర్పార బడుతూ నినాదాలు చేశారు. హెచ్‌సీయూ భూములను కాపాడాలంటూ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పీఎస్‌లకు తరలించారు. మరోవైపు హెచ్‌సీయూ వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసనకారులు ఆందోళనకు దిగారు. లోపల జరుగుతున్న పనులను అడ్డుకుంటామన్నారు. హెచ్‌సీయూ ప్రధాన గేటు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిరసనల నేపథ్యంలో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడ మోహరించారు.

నకిలీ వీడియోలతో దుష్ప్రచారం

- బిఆర్ఎస్ నేతలపై కేసు నమోదు

హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి. నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు– పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై వివిధసెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

- గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు– చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు–, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు–, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటు–ంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ– లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ– పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు–న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు–, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

ఘనంగా శ్రీహింగ్లాజ్ మాత ప్రకటోత్సవం

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ భావసార్ క్షత్రియ(రంగ్రేజ్) సమాజ్ మూస బావలి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీహింగ్లాజ్ మాత ప్రకటోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవసార్ విజన్ ఇండియా హైద్రాబాద్ పదాధికారులు సభ్యులు పాల్గొన్నారు.

క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

- స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్

అమరావతి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి–4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370